సాక్షి 24|7
జగిత్యాల
ఆదివారం 27-8-2017

కొలువుదీరిన
గణనాథుడు
వినాయక స్పెషల్
-7,8,9,10





ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ నుంచి ఫకీర్ కొండాపూర్ వెళ్లే దారిలో పొంగిపొర్లుతున్న రోడ్‌డ్యామ్

ఉప్పొంగిన వాగులు

- జిల్లాలో భారీ వర్షం
- రెండుచోట్ల కొట్టుకుపోయిన వంతెనలు..
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- సగటు వర్షపాతం 36.90మి.మీ
- అత్యధికంగా కోరుట్లలో 14సెం.మీ నమోదు
- చెరువుల కళకళ.. రైతన్నలో చిగురించిన ఆశలు

జోరువానతో జిల్లా తడిసి ముద్దయింది. ఎట్టకేలకు వరుణుడు కరుణ చూపడంతో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయంవరకు జిల్లాలోని పలు మండలాల్లో భారీ వర్షం కురిసింది. నాలుగు గంటలపాటు ఏకధాటిగా వాన కురవడంతో కాలువలు, వాగులు పొంగాయి. చెరువులు, కుంటల్లోకి నీరు చేరింది. వరద ఉధృతికి కొన్నిచోట్ల రోడ్డు కొట్టుకు పోయింది. కోరుట్లలో అత్యధికంగా 14 సెం.మీటర్ల వర్షం కురిసింది. ఈ సీజన్‌లో కురిసిన భారీ వర్షం ఇదే కావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. -2లో▸

గ్రామాలకు తరలండి..!

2లో▸

- భూసర్వే పూర్తయ్యేవరకూ హైదరాబాద్‌కు రావద్దు
- వచ్చేనెల 14 వరకు ఉమ్మడి జిల్లాలో రైతు కమిటీలు
- రాజకీయాలకతీతంగా ఉండేలా చూడండి
- సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్లు.. మళ్లీ గెలిపించుకుంటా..
- ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం కేసీఆర్

ఉప్పొంగిన వాగులు

సాక్షి, జగిత్యాల : జిల్లాలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. అర్ధరాత్రి సుమారు మూడు గంటలపాటు జోరు వాన కురియడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురుగాలులు లేకపోవడంతో ప్రాణ, ఆస్తి, పంట నష్టం అంతగా జరగలేదు. ఆరు మండలాల్లో మాత్రమే పాక్షికంగా నష్టం వాటిల్లింది. అక్కడక్కడ రోడ్లు, వంతెనలు దెబ్బతిన్నాయి. అత్యధికంగా కోరుట్ల పట్టణంలో 14.6సెం.మీల వర్షం కురిసింది. జిల్లాలో సగటు వర్షపాతం 36.90మి.మీగా నమోదైంది. ఇబ్రహీంపట్నంలో నిర్మాణ దశలో ఉన్న యామాపూర్–వేములకుర్తి హైలెవల్ వంతెన పక్కనే ఉన్న బైపాస్ రోడ్డు వరదతాకిడికి కొట్టుకుపోయింది. రెవెన్యూ అధికారులు తాత్కాలిక వంతెనను ఏర్పాటుచేశారు. అదే మండలంలో యామాపూర్–ఫకీర్ కొండాపూర్ రోడ్డుడ్యామ్ పొంగి ప్రవహించింది. దీంతో కొన్ని గంటలపాటు రాకపోకలు నిలిచిపోయాయి. బీర్‌పూర్ మండలం కొల్వాయి–తాళ్ల ధర్మారం వాగుపై ఏర్పాటుచేసిన హైలెవల్ వంతెన తెగిపోయింది. దీంతో ఆ వంతెన మీదుగా జగిత్యాల–నిర్మల్ జిల్లా కడెం, మంచిర్యాల జిల్లా జన్నారం వెళ్లే ఆర్టీసీ అధికారులు బస్సులను తుంకూరు, కండ్లపల్లి, కమ్మునూరు గ్రామాల మీదుగా నడిపించారు. తెగిన వంతెనను ఆర్‌అండ్‌బీ అధికారులు పరిశీలించారు. రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామపరిధిలోని గాంధీతండా–తాట్లవాయి రోడ్డు తెగింది. ఒడ్డెలింగాపూర్– తాట్లవాయి రోడ్‌డ్యామ్ మీదుగా నీరు ప్రవహించింది. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులెదురయ్యాయి. సారంగాపూర్ మండలం అర్పపల్లిలో పలు చోట్ల మొక్కజొన్న చేనులో నీరు వచ్చిచేరింది. మల్లాపూర్ మండలం ధర్మారం ప్రాథమిక పాఠశాల ప్రహరీ కూలింది. గ్రామాల్లో జరిగిన ఆర్థిక నష్టంపై సంబంధిత అధికారులు అంచనాలు తయారు చేస్తున్నారు.


రాయికల్ మండలం ధర్మాజీపేటలో ప్రవహిస్తున్న నీరు

లోతట్టు ప్రాంతాలు జలమయం..

కోరుట్ల శివారు ప్రాంతాల్లో ఉన్న ఆదర్శనగర్, ముత్యాలవాడ, ప్రకాశంరోడ్, ఆనంద్‌నగర్, బిలాల్‌పురా ప్రాంతాలు జలమయంగా మారాయి. వీధుల్లో మురికినీరు కలిసిన వర్షపు నీరు పెద్దఎత్తున చేరడంతో ఆయా కాలనీకు చెందిన జనం వీధుల్లోకి రావడానికి నానా తంటాలు పడ్డారు. ఆదర్శనగర్‌లో వర్షపు నీటితోపాటు చిన్నచిన్న చేపలు కొట్టుకువచ్చాయి. పట్టణంలోని వినాయక మండపాల వద్ద ఉన్న టెంట్లు వర్షం ధాటికి కొన్ని చోట్ల కూలిపోయాయి. మెట్‌పల్లిపట్టణంలో కూరగాయాల మార్కెట్, చైతన్య నగర్ ఏరియాల్లో రోడ్లపైకి నీరు వచ్చి చేరింది. ఇబ్రహీంపట్నం మండలంలో మిషన్‌భగీరథ పైప్‌లైన్లు వరద తాకిడికి కొద్దిదూరం కొట్టుకుపోయాయి. మరోపక్క కురిసిన వర్షానికి జిల్లాలో అనేక చోట్ల చెరువులకు వరదనీరు వచ్చి చేరుతోంది. వాగులు.. ఒర్రెలు నీటితో పొంగుతున్నాయి. దీంతో సీజనల్లో సాగుకు నీరెట్లా..? అని దిగాలుగా ఉన్న రైతన్నలో ఆనందం వ్యక్తమవుతోంది.

మండలం	వర్షపాతం (మి.మీలలో)
కోరుట్ల	146.2
ఇబ్రహీంపట్నం	89.0
మెట్‌పల్లి	65.0
సారంగాపూర్	45.2
మేడిపల్లి	41.2
మల్లాపూర్	38.2
కథలాపూర్	29.04
కొడిమ్యాల/ధర్మపురి	24.8
రాయికల్	21.4
జగిత్యాల	10.4
మల్యాల	8.8
వెల్గటూరు	5.6
గొల్లపల్లి	3.6

జిల్లామొత్తం వర్షపాతం: 553.60 మి.మీ
సగటు : 36.90 మి.మీ

మత్తడిపైపులు పూడ్చిన అధికారులు

కోరుట్ల: పదిహేను రోజుల క్రితం.. 'మత్తడి..మతలబు' శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి ఇరిగేషన్ అధికారులు కాస్త అలస్యంగా స్పందించారు. శనివారం భారీ వర్షం కురియడంతో మద్దులచెరువు మత్తడి కింద ఉన్న పైపుల నుంచి పెద్ద ఎత్తున నీరు వృథాగా పోయింది. గమనించిన బీజేపీ నాయకులు ఇందూరి సత్యం, గంగపుత్ర సంఘం నాయకులు నర్సయ్య, శ్రీనివాస్ మత్తడి వద్ద ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న జిల్లా ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టిన ఇరిగేషన్ ఈఈ నారాయణరెడ్డి మత్తడిని పరిశీలించారు. మత్తడికింద ఉన్న పైపులను వెంటనే పూడ్చివేసి వృథాగా పోతున్న నీటికి అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ ఏఈలు వెంకటేశ్వర్లు, సిరాజుద్దీన్ మత్తడి కింద ఉన్న పైపులను మట్టితో తాత్కాలికంగా పూడ్చివేయగా.. నీరు వృథాగా పోవడం నిలిచిపోయింది. మత్తడి కింద ఉన్న పైపులను శాశ్వతంగా తొలగిస్తామని ఈఈ నారాయణరెడ్డి తెలిపారు. రియల్ వ్యాపారుల ఒత్తిడి మేరకు ఇరిగేషన్ డీఈ మద్దుల చెరువు మత్తడి కింద పైపులు వేశారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందూరి సత్యం ఆరోపించారు.



పైపుల పూడ్చివేత పనులు పరిశీలిస్తున్న అధికారులు

గ్రామాలకు తరలండి..!

సాక్షి, కరీంనగర్: వచ్చేనెల ఒకటి నుంచి 9 వరకు చేపట్టే భూసర్వే పూర్తయ్యేవరకూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నియోజకవర్గాల్లోనే ఉండాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సూచించారు. గ్రామ,మండల రైతు వ్యవసాయ సమితిలను ఏర్పాటు చేసే క్రమంలో గ్రామాలకు తరలాలని కోరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో శనివారం సమావేశమయ్యారు. జిల్లాకు చెందిన మంత్రులు ఈటల రాజేందర్, కేటీఆర్, ఎంపీలు బాల్క సుమన్, కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు కొప్పుల ఈశ్వర్, రసమయి బాలకిషన్, గంగుల కమలాకర్, దాసరి మనోహర్‌రెడ్డి, సోమారపు సత్యనారాయణ, బొడిగ శోభ, వొడితెల సతీష్‌బాబు, పుట్ట మధు, కె.విద్యాసాగర్‌రావు పాల్గొన్నారు. సమగ్ర భూసర్వే విజయవంతం కోసం ప్రజాప్రతినిధులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై పలు సూచనలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13నియోజకవర్గాల్లో వచ్చేనెల 1నుంచి 9 వరకు ప్రజాప్రతినిధులు స్వయంగా గ్రామాల్లో పర్యటించి గ్రామ సభల నిర్వహణ ద్వారా రైతు వ్యవసాయ సమితి గ్రామ, మండల కమిటీలను వేయాలని సూచించారు. 14వ తేదీలోగా నియోజకవర్గం, జిల్లా వరకు అన్నిస్థాయిల్లో ఈ కమిటీలు పూర్తి కావాలని ఆదేశించారు. రైతు సంఘాల ఏర్పాటులో రాజకీయాలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. భూసర్వేలో ప్రతి మూడు గ్రామాలకు ఒక అధికారుల బృందం ఉంటుందని, ఒక్కో ప్రజాప్రతినిధి మూడు గ్రామాలు యూనిట్‌గా పనిచేయాలని సూచించారు. భూసర్వే పూర్తయ్యేవరకూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎవరూ హైదరాబాద్‌కు రావద్దని ఆదేశించారు. రైతు కమిటీలు అన్నిస్థాయిల్లో పూర్తి చేస్తే, వారికి 15న హైదరాబాద్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటారని, ఇందుకోసం మండల రెవెన్యూ అధికారులకు అధికారాలు ఇస్తున్నామని ప్రకటించారు. ప్రతిపక్షాల మాటలను ప్రజలు నమ్మడం లేదని, 2019లో మళ్లీ టీఆర్ఎస్‌కే అధికారం వస్తుందన్న సీఎం కేసీఆర్.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇచ్చి మళ్లీ గెలిపించుకుంటామని ధీమా ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి పాటుపడాలని సీఎం సూచించినట్లు జిల్లా ప్రజాప్రతినిధులు తెలిపారు.

'జలయజ్ఞం'ఫలాల ప్రతిరూపమిది..!
ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

సాక్షి, జగిత్యాల: '2004కు ముందు జిల్లాలో వరద కాలువల పరిస్థితి ఏమిటీ..? మేం అధికారంలోకి రాగానే.. అప్పటివరకు నత్తకనడక నేర్పుతున్నట్లు జరుగుతున్న పనుల్ని ఆగమేఘాల మీద పూర్తిచేశాం. 2005–06లోనే కాలువ నిర్మాణాలను పూర్తి చేసి నీళ్లిచ్చిన ఘనత కాంగ్రెస్‌ది కాదా..? ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టింది మేమే. రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు కట్టాం. ఇదంతా దివంగత నేత వైఎస్సార్ చేపట్టిన 'జలయజ్ఞ' పథకం ఫలితమే' అని సీఎల్పీ ఉపనేత తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాలలోశనివారం విలేకరులతో మాట్లాడారు. ఎల్లంపల్లి పనులను ఆనాడే 90శాతం పూర్తి చేసి ఎన్టీపీసీకి, మంథని, ఎస్సారెస్పీ డీ–53 కాలువకు నీళ్లు ఇచ్చామన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం నిర్మిస్తున్న ప్రాజెక్టులతో రైతులకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని పేర్కొన్నారు. భూ నిర్వాసితులకు రెండింతల పరిహారంతోపాటు మెరుగైన జీవన విధానం కల్పించాలని డిమాండ్‌చేశారు. తమ హయాంలో ఎస్సారెస్పీ కాలువల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు భూములు కేటాయించి.. పునరావాసకాలనీలు నిర్మించి.. 50శాతం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని చెప్పారు. జీవో 123ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వం రైతులను మోసంచేయాలని చూసిందన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని తుంగల్లో తొక్కి వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కాళేశ్వరం రివర్స్ పంపింగ్ హౌస్ నిర్మాణానికి సంబంధించి ఇబ్రహీంపట్నం రాజేశ్వరరావుపేట నిర్వాసితులకు ప్రభుత్వం ఎకరాకు రూ.10 లక్షలు ఇస్తుంటే.. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ రూ.3లక్షలు ఇవ్వడం ఆశ్చర్యాన్ని గురి చేస్తోందని అన్నారు. అసలు ఓ కాంట్రాక్టర్ ఏ ప్రాతిపదికన.. ఏ లెక్కతో నిర్వాసితులకు ఎకరాకు రూ.3లక్షలు ఇస్తున్నాడో అర్థంకావడం లేదని చెప్పారు. కాంగ్రెస్ పోరాట ఫలితంతోనే నిర్వాసితులకు నష్టపరిహారం రూ. 5లక్షల నుంచి రూ.పది లక్షలకు పెరిగిందన్నారు. భూముల రిజిస్ట్రేషన్ చట్టాన్ని మూడేళ్లకోసారి అప్‌డేట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు సంబంధించి జరుగుతున్న ప్రజాభిప్రాయ సేకరణ గాడితప్పిందని ఎమ్మెల్యే చెప్పారు. కాళేశ్వరం నీటిని ఎల్లంపల్లికి తరలించి.. అక్కడ్నుంచీ ఎస్సారెస్పీకి తరలిస్తే చాలు అన్నారు. అదే సమయంలో సుమారు 10శాతం భూసేకరణ చేపడితే గోదావరి నదీ గర్భంలో వంద టీఎంసీల నీళ్లు నిల్వ చేసుకునే వీలుంటుందన్నారు. ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారంటూ కాంగ్రెస్ నాయకులను టీఆర్ఎస్ నేతలు నిందించడం సరికాదన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ మన్సూర్, ఎంపీపీ మానస, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరినాగభూషణం, డీసీసీ ఉపాధ్యక్షుడు బండశంకర్, దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేహాల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

వీఆర్వోకు టోకరా

- ఏటీఎం రెన్యూవల్ చేస్తామంటూ రూ.18,000 డ్రా

మల్యాల(చొప్పదండి): హైదరాబాద్ బ్యాంకు నుంచి మేనేజర్ మాట్లాడుతున్న.. మీ ఏటీఎం కార్డు తేదీ ముగుస్తోంది.. రెన్యూవల్ చేయాలి.. మీ ఏటీఎంపైన ఉన్న నంబర్ చెప్పండి.. మీ సెల్‌ఫోన్‌కు మెసేజ్ పంపించాం.. చూసి ఆ నంబర్ చెప్పండి.. అంటూ ఫోన్‌లో మాట్లాడుతుండగానే వీఆర్వో ఏటీఎం నుంచి డబ్బులు డ్రా చేసుకున్న ఆన్‌లైన్ మోసం మల్యాలలో జరిగింది. బాధితుడు మొగిలయ్య కథనం మేరకు.. మల్యాల మండలం రామన్నపేట వీఆర్వోగా పని చేస్తున్న మొగిలయ్య వినాయక చవితి రోజున రామన్నపేటలో భూమి రికార్డులు నమోదు చేస్తుండగా, హైదరాబాద్ నుంచి ఫోన్ వచ్చింది. ఫోన్ లిఫ్ట్ చేయగానే హైదరాబాద్ నుంచి ఎస్‌బీహెచ్ బ్యాంక్ మేనేజర్‌ను మాట్లాడుతున్నా.. మీ ఏటీఎం నంబర్ చెప్పండి అనడంతో మొగిలయ్య జేబులోని ఏటీఎం కార్డుపై ఉన్న నంబర్ చెప్పాడు. ఒకవైపు ఫోన్‌లో మాట్లాడుతూనే మీకు ఒక నంబర్ మెసేజ్ పంపించాం చూసి చెప్పండి అనడంతో నంబర్ చెప్పాడు. దీంతో వెంటనే రూ.18,000 డ్రా చేసుకున్నారు. ఫోన్ కట్ చేయగానే డబ్బులు డ్రా చేసినట్లు మెసేజ్ రావడంతో తాను మోసపోయాయని గుర్తించాడు.



కానిస్టేబుల్ చంద్రయ్య మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఐజీ రవివర్మ



చంద్రయ్య(ఫైల్)

చూస్తే చక్కని ప్రభుత్వ ఉద్యోగం.. భార్య, పిల్లలతో హాయిగా సాగిపోతున్న జీవనం.. ఇంతలో ఓ కుదుపు.. రెండు దశాబ్దాలుగా వృత్తిలో చురుగ్గా ఉంటూ అధికారుల మన్ననలు పొందిన ఆ కానిస్టేబుల్.. ఏమైందో ఏమో గానీ విధులు నిర్వహిస్తూ తుపాకీతో కాల్చుకొని తన కుటుంబానికి తీరని శోకం మిగిల్చాడు. తన స్వగ్రామంలో మంచి పేరు సంపాదించుకున్న ఆయన.. అధికారుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్నాడా.. లేక మానసికంగా ఏమైనా ఇబ్బందులున్నాయా అనే తదితర వివరాలు తెలియాల్సి ఉంది.

హెడ్‌క్వార్టర్‌లో ఎస్ఎల్ఆర్‌తో కాల్చుకున్న ఏఆర్ కానిస్టేబుల్

- ఆరేళ్లపాటు విజిలెన్స్‌లో.. ఈనెల 1న తిరిగి సొంత విభాగానికి..
- మానసిక కారణాలతో ఆత్మహత్య : సీపీ కమలాసన్‌రెడ్డి
- పరిశీలించిన సీపీ, డీఐజీ



రోదిస్తున్న చంద్రయ్య తల్లి

కానిస్టేబుల్ బలవన్మరణం



సంఘటన స్థలంలో విచారణ జరుపుతున్న సీపీ

కరీంనగర్‌క్రైం: కరీంనగర్ ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య కలకలం సృష్టించింది. మానసిక వ్యాధితో బాధపడుతున్న చంద్రయ్య అనే ఏఆర్ కానిస్టేబుల్ తుపాకీతో కాల్చుకుని హెడ్ క్వార్టర్‌లోనే ఆత్మహత్య చేసుకున్నారు. ఉదయం ప్రశాంతంగా ఉన్న హెడ్‌క్వార్టర్‌లో తుపాకీ శబ్దం రావడంతో ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బావుపేట గ్రామానికి చెందిన దూరం రాములు–మల్లవ్వ రెండో సంతానం దూలం చంద్రయ్యగౌడ్(42). పీసీ నంబర్ 2614. కరీంనగర్‌లోని రాంనగర్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని కుటుంబంతోపాటు అక్కడే ఉంటున్నారు. 1995లో ఏఆర్ కానిస్టేబుల్ ఎంపికై శిక్షణ అనంతరం కరీంనగర్ ఏఆర్ హెడ్ క్వార్టర్‌లోనే విధులు నిర్వహిస్తున్నారు. పలువురు డీఐజీలు, ఎస్పీలు, డీఎస్పీలకు గన్‌మెన్‌గా పని చేసిన చంద్రయ్య డిపార్ట్‌మెంట్‌లో చురుగ్గా వ్యవహరించేవారు. సుదీర్ఘకాలం డీఐజీలు, ఎస్పీలకు గన్‌మెన్‌గా పని చేశాడు. అనంతరం విజిలెన్స్ విభాగంలో సుమారు 6 ఏళ్లకుపైగా పని చేశాడు. ఈనెల 1న తిరిగి సొంత విభాగానికి వచ్చిన చంద్రయ్య కొద్ది రోజుల క్రితం నుంచి మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులపాటు హైదరాబాద్‌లో చికిత్సతోపాటు మానసిక తరగతులకు వెళ్లారు.



ఘటనాస్థలంలో బుల్లెట్

డ్యూటీలో జాయిన్ అయిన కొద్ది రోజుల్లోనే వారం రోజుల పాటు సెలవుల్లో వెళ్లినట్లు అధికారులు తెలిపారు. కొన్ని రోజులుగా విధులకు వస్తున్న చంద్రయ్య ఎప్పటిలాగే శనివారం ఉదయం 8 గంటలకు ఏఆర్ హెడ్ క్వార్టర్‌లో రూల్ కాల్‌కు వచ్చి తిరిగి ఇంటికెళ్లారు. తిరిగి 10 గంటల సమయంలో హెడ్ క్వార్టర్‌కు చేరుకుని రిపోర్ట్ చేయడంతో ఎస్కార్ట్ డ్యూటీలు వేశారు. ఎస్కార్ట్ డ్యూటీకి వెళ్లడానికి ఆయుధాగారం నుంచి 875 నంబర్ ఉన్న ఎస్ఎల్ఆర్(సెల్ఫ్ లోడింగ్ రైఫిల్) తీసుకుని ఆయుధాగారం వెనక వైపున్న రెస్ట్ రూం సమీపంలోకి వచ్చారు. ఒక్కసారిగా తన వద్ద ఉన్న ఎస్ఎల్ఆర్‌ను నోట్లో పెట్టుకుని కాల్చుకున్నాడు. బుల్లెట్ నోరు, తల భాగం నుంచి బయటకు వచ్చి కొద్దిదూరంలో పడిపోయింది. చంద్రయ్య కూప్పకూలిపోయాడు. అక్కడే ఉన్న సిబ్బంది వచ్చి చూసేసరికి చంద్రయ్య మృతిచెంది కనిపించాడు. స మాచారమందుకున్న ఉన్నతాధికారులు



బాధితులను ఓదారుస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. డీఐజీ రవివర్మ, సీపీ కమలాసన్‌రెడ్డి, కరీంనగర్ ఏసీపీ రామారావు, వన్, టూటౌన్ సీఐలు తుల శ్రీనివాసరావు, మహేశ్‌గౌడ్, టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు కిరణ్, నాగరాజు, క్లూస్ టీం సభ్యులు పరిశీలించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య కృష్ణవేణి, కుమారుడు రాహుల్ (18), కుమార్తె రవీనా(17) ఉన్నారు. రాహుల్ బీటెక్ ద్వితీయ సంవత్సరం, రవీనా బీటెక్ మొదటి సంవత్సరం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతున్నారు.

వేధింపులు లేవు

చంద్రయ్య మృతికి వేధింపులు కారణం కాదని అధికారులు పేర్కొంటున్నారు. సుదీర్ఘకాలం ఉన్నతాధికారుల వద్ద గన్‌మెన్‌గా చేశాడని, అనంతరం విజిలెన్స్ విభాగంలో ఆరేళ్లకుపైగా పని చేసి నెల 1న హెడ్ క్వార్టర్‌లో రిపోర్ట్ చేశాడని తెలిపారు. వచ్చిన ఈ 20 రోజుల్లో సుమారు వారం రోజులపాటు సెలవులు తీసుకున్నాడని, బంధువుల పెళ్లిలో బిజీగా ఉన్నాడని పేర్కొన్నారు. ఏడాదిగా తీవ్ర డిప్రెషన్‌లో ఉన్నాడని, విధులు నామమాత్రంగా చేశాడన్నారు.

ప్రత్యేక శిక్షణ తరగతులు

సీపీ వచ్చిన తర్వాత పోలీస్ శాఖలో ఒత్తిడి నుంచి దూరం కావడానికి పలు పథకాలు అమలు చేస్తున్నారు. విడతలవారీగా వారికి శిక్షణ ఇవ్వడం, యోగా, మెడిటేషన్, మానకిస వ్యక్తిత్వ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ మధ్యే కుటుంబంతోపాటు స్టేషన్లలో పండుగ వాతవారణం నిర్వహించారు.

బావుపేటలో అంత్యక్రియలు

చంద్రయ్య మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం స్వగ్రామమైన బావుపేటలో అంత్యక్రియలు నిర్వహించారు. ఇప్పటికే పోలీస్ అధికారుల సంఘం తరపున ఉదయం నుంచి వారి వెంటనే ఉన్న సంఘం అధ్యక్షుడు సురేందర్ బావుపేటలో అంత్యక్రియలను పర్యవేక్షించారు.

అనారోగ్యంతోనే బలవన్మరణం

చంద్రయ్య కొంతకాలంగా మానసిక చికిత్స తీసుకుంటున్నాడు. అనారోగ్యం కారణాలతోనే హెడ్ క్వార్టర్‌లో తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలం నుంచి అన్ని ఆధారాలు సేకరించాం. కేసు నమోదు చేసి విచారణ చేపట్టాం. ఆత్మహత్యకు గల కారణాలు పూర్తిస్థాయి విచారణ తర్వాత వెలుగులోకి వస్తాయి. **-కమలాసన్‌రెడ్డి, సీపీ, కరీంనగర్**

మెరుగు పెడతామని మోసం

మానకొండూర్: బంగారానికి మెరుగులు దిద్దుతామని చెప్పి శుక్రవారం ఇద్దరు దొంగలు 6 తులాల బంగారంతో ఉడాయించారు. బాధితులు, గ్రామస్తుల కథనం మేరకు.. బైక్‌పై ఇద్దరు మానకొండూర్ మండలకేంద్రానికి మధ్యాహ్నం చేరుకున్నారు. మండలకేంద్రానికి చెందిన ఉత్తం మమత ముందుగా పూజకు వాడే ప్రమిదలు, పట్ట గొలుసులు అందజేసింది. వాటిని శుభ్రపరిచి ఆమెకు అందజేయడంతో ఆమెతోపాటు అక్కడున్న మరో ఇద్దరు సిర్రా కనుకమ్మ, కొంరమ్మ అనే తల్లీబిడ్డలు నమ్మారు. పూజాసామగ్రిని శుభ్రం చేయడమే కాదు.. బంగారానికి కూడా మెరుగులు పెడతామని నమ్మించారు. దీంతో సిర్రా కనుకమ్మ మూడున్నర తులాల బంగారం, ఆమె కూతురు కొంరమ్మ తుల బంగారం, మమత 2 తులాలు చైన్, వంక ఉంగరం అందజేశారు. అనంతరం బంగారాన్ని నీటిలో వేసి కొద్దిసేపటి తర్వాత తీసుకోమని చెప్పి బైక్‌పై పరారయ్యారు. కొంత సమయం గడిచాక నీటిలో బంగారం లేకపోవడంతో బాధితులు లబోదిబోమన్నారు. సీఐ కరుణాకర్‌రావు, ఎస్సై ఇంద్రసేనారెడ్డి సంఘటనాస్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

ధర్మపురి: ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలు శనివారం ఉదయం అనుమానాస్పదంగా మృతిచెందినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. వివరాలు.. బుగ్గారం మండలం వెల్గొండ గ్రామానికి చెందిన రేచపెల్లి లస్మమ్మ (80) తన మనమరాలు రమ్యతో కలిసి ఇంట్లో నిద్రించింది. శనివారం తెల్లవారుజామున మంచంలో పడుకున్న వృద్ధురాలు మంటల్లో చిక్కుకొని కేకలు వేసింది. తీవ్ర గాయాలయ్యాయి. రమ్య చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో జగిత్యాలకు తరలించేలోపే మృతిచెందింది. సీఐ శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎస్సై ఉపేంద్రాచారి సంఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. ఎవరైనా కిరోసిన్ పోశారా.. లేదా జీవితంపై విరక్తి చెంది ఆమే పోసుకుందా అనే అనుమానాలు వస్తున్నాయి. మృతురాలికి ఇద్దరు కుమారులుండగా.. దుబాయిలో ఉంటున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రేన్ తగిలి బాలుడు మృతి

వెల్గటూరు(ధర్మపురి): మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన పాక తరుణ్ అనే బాలుడు శనివారం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావి వద్ద క్రేన్ తగిలి బావిలో పడి మృతిచెందాడని ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. తండ్రి రవీందర్ తన వ్యవసాయ బావిలో క్రేన్‌తో పూడిక తీయిస్తున్నాడు. చూడడానికి వెళ్లిన తరుణ్ బావి గట్టుపై నిలబడ్డాడు. బాలున్ని గమనించకుండా క్రేన్ నిర్వాహకులు బావిలో నుంచి పూడికను తీస్తుండగా ప్రమాదవశాత్తు క్రేన్ తగిలి బాలుడు బావిలో పడ్డాడు. తలకు బలమైన గాయమైంది. వెంటనే ఆసుపత్రికి తరలించగా.. మార్గమధ్యంలో మృతిచెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

గుంటూరు / కరీంనగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	04	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	36	750
నందీశ్వర సాధారణ	34	350
రాజేశ్వరపురం ఏసీ	02	750
రాజేశ్వరపురం సాధారాణ	06	350
లక్ష్మీగణపతి	30	250
పార్వతీపురం స్పెషల్	31	500
పార్వతీపురంసాధారణ	32	200
శివపురం	33	150
శంకరపురం	48	50

పులిహోరా, లడ్డూ ప్రసాదం, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి. – వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	120	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			- కరీంనగర్

హక్కుల భంగం వాటిల్లిందా..?

మానవ హక్కుల కమిషన్‌కు వెళ్లాల్సిందే..



మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన దృశ్యం

జగిత్యాలజోన్: దేశంలోని ప్రతివ్యక్తికి తాను ఇష్టం వచ్చినట్లు జీవించే హక్కు ఉంది. స్వేచ్ఛ, సమానత్వం, వ్యక్తిగత హోదాను దేశ రాజ్యాంగం ప్రసాదించింది. అయితే పలుచోట్ల ఈ చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు, చట్టం ముసుగులో మనిషిహక్కులకు భంగం కలిగిస్తున్నారని జాతీయ, రాష్ట్ర హక్కుల కమిషన్‌లో ఫిర్యాదులు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం 1993లో మానవ హక్కుల పరిరక్షణ చట్టం తీసుకొచ్చింది. దీనికి సంబంధించిన పలు అంశాలను జగిత్యాల బార్‌అసోసియేషన్ సీనియర్ న్యాయవాది భీమయ్య (98669 91603)వివరించారు.



అనుమల్ల భీమయ్య

జాతీయ మానవ హక్కుల సంఘం

ఈ చట్టం ద్వారా కేంద్రప్రభుత్వం జాతీయ మానవహక్కుల సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. ఇందులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదా కలిగిన చైర్‌పర్సన్, మరో నలుగురు సభ్యులు ఉంటారు. సభ్యుల్లో ఒకరికి సుప్రీంకోర్టు జడ్జి హోదా, మరొకరికి హైకోర్టు ప్రధానన్యాయమూర్తి హోదా ఉంటుంది. మానవ హక్కుల గురించి అనుభవం ఉన్నవారు ఇద్దరు ఉంటారు.

రాష్ట్ర మానవహక్కుల సంఘం

రాష్ట్రస్థాయిలో మానవహక్కుల కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఇందులో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తి చైర్మన్‌గా ఉంటారు. సభ్యులుగా హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తి, జిల్లా న్యాయమూర్తిగా పనిచేస్తున్న, ఉద్యోగవిరమణ చేసిన జడ్జి, మానవ హక్కులకు సంబంధించి అవగాహన ఉన్న ఇద్దరు సభ్యులుగా ఉంటారు.

కమిషన్ బాధ్యతలు

జాతీయ, రాష్ట్రస్థాయిలో మానవ హక్కులకు విఘాతం కలిగినప్పుడు మానవహక్కుల ఉల్లంఘనను నిరోధించడంలో ప్రభుత్వ ఉద్యోగి నిర్లక్ష్యంగా వ్యవహరించినప్పుడు మానవహక్కుల కమిషన్ విచారణ జరుపుతుంది. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి ఏదైనాకేసు కోర్టులో ఉంటే ఆ కేసులో సైతం జోక్యం చేసుకుంటుంది. ఖైదీలు ఉండే జైళ్లను, చికిత్స కోసం చేర్పించే ఆస్పత్రులను సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన స్వధార్ హోమ్‌లను మానవ హక్కుల కమిషన్ సందర్శించవచ్చు. హక్కుల ఉల్లంఘనకు సంబంధించి పరిశోధన చేయాల్సిందిగా, కేసుదాఖలు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించవచ్చు. కేసు విచారణకు సివిల్‌కోర్టుకు ఉన్న అధికారాలన్నీ మానవహక్కుల కమిషన్‌కు ఉంటాయి. అవసరమైతే సాక్షులను బలవంతంగానైనా హాజరుపరిచి, వారి వాంగ్మూలం తీసుకోవడం, ఏ పత్రాలనైనా తీసుకురమ్మని ఆదేశించడం, ఆఫిడవిట్ల ద్వారా సాక్ష్య సేకరణ చేయవచ్చు. మానవ హక్కులకోసం పాటుపడే ప్రభుత్వేతర స్వచ్ఛందసంస్థలను ప్రోత్సహించాల్సి ఉంటుంది.



లీగల్ పాయింట్

మానవ హక్కుల కార్యాలయాలు..

జాతీయ మానవ హక్కుల కార్యాలయం దేశ రాజధాని ఢిల్లీలోని సర్దార్ పటేల్ భవన్, సన్సాద్‌మార్గ్‌లో ఉంది. రాష్ట్ర మానవ హక్కుల కార్యాలయం హైదరాబాద్‌లోని గగన విహార్, నాంపల్లిలో ఉంది. మానవహక్కులకు భంగం వాటిల్లినప్పుడు సంఘానికి ఫిర్యాదు చేస్తే, సంఘం స్వయంగా లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా విచారణ చేస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన నివేదిక సంఘాన్ని సంతృప్తి పరచకపోతే స్వయంగా విచారిస్తుంది. హక్కుల సంఘం విచారణలో ఉల్లంఘన జరిగిందని తేలినా, ఒక ఉద్యోగి మానవహక్కుల ఉల్లంఘనను ఆపడంలో నిర్లక్ష్యం వహించాడని తేలినా వారిపై చర్య తీసుకోమని ప్రభుత్వానికి సిఫార్సు చేయవచ్చు. ప్రభుత్వం స్పందించకుంటే అవసరమైన ఆదేశాలివ్వాలని సుప్రీంకోర్టు, హైకోర్టును ఆశ్రయించవచ్చు.జాతీయ, రాష్ట్ర స్థాయి కమిషన్లు ఏడాదికోసారి, ప్రత్యేక పరిస్థితుల్లో నివేదిక పంపుతూ ఉండాలి. నివేదికలను బట్టి ఏం చర్యలు తీసుకున్నారో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల్లో చర్చించాల్సి ఉంటుంది.



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
120	140

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు



జగిత్యాల : 97053 46639, జగిత్యాల రూరల్ : 96034 62574, జగిత్యాలజోన్/అగ్రికల్చర్ : 97053 46640
జగిత్యాలటౌన్ : 96767 63659, సారంగాపూర్ : 94901 83613, రాయికల్ : 94400 78781
మేడిపల్లి : 97053 46649, బీర్‌పూర్ : 81795 58285

హోం డెలివరీ...



- ఆర్డర్ ఇస్తే చాలు..నిమిషాల్లో ఇంటికి..
- వెలుస్తున్న హోం‌డెలివరీ రెస్టారెంట్లు
- ఆసక్తి చూపుతున్న ప్రజలు

జగిత్యాల: హైటెక్ యుగంలో వివిధ ఉద్యోగాల్లో ఫ్యామిలీ అంతా బిజీ..ఇంకే ముంది రుచికరమైన వంటకాలు ఎక్కడ లభిస్తాయో అక్కడి నుంచి అర్డర్ ఇచ్చి నిమిషాల్లో ఇంటికి తెప్పించుకుంటున్నారు. ఒకప్పుడు ప్రధాన నగరాలకే పరిమితమైన ఈ ట్రెండ్ ఇప్పుడు కొత్తగా ఏర్పాటైన జిల్లా కేంద్రాలకు పాకింది. పలు రకాల వెరైటీ వంటకాలతో హోం‌డెలివరీ చేసేందుకు రెస్టారెంట్లు ఏర్పాటవుతున్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోనూ ఇటీవల రెండు ఏర్పాటయ్యాయి. నచ్చిన ఐటమ్ ఫోన్‌కాల్ ద్వారా ఇంటి వస్తుండడంతో పట్టణవాసులు హోం‌డెలివీరిపై ఆసక్తి చూపుతున్నారు. ఇందులోనూ నేరుగా డబ్బు ఇవ్వకుండా స్వైపింగ్ మిషన్ ద్వారా నగదు బదిలీ చేస్తున్నారు. క్రెడిట్, డెబిట్‌కార్డులు వినియోగిస్తున్నారు. బంధువులు, స్నేహితులు, ఏదైనా ఫంక్షన్లు జరిగినా వచ్చిన వారి సంఖ్య ఆధారంగా హోం‌డెలివరీలకే ప్రాధాన్యం ఇస్తున్నారు.

వెరైటీస్ : చికెన్ బిర్యాని, మటన్ బిర్యాని, ఫిష్ బిర్యాని, వెజిటేబుల్ బిర్యాని, వెజ్ స్నాక్స్, నాన్‌వెజ్ స్నాక్స్, ఎగ్ కర్రి, వెజ్ కర్రీ, బిర్యానిలు, తందూరి కబాబ్‌లు, నాన్‌వెజ్ కర్రీస్ అందిస్తున్నారు. పన్నీరు బిర్యాని, పన్నీర్ టిక్కా, స్పెషల్ బిర్యాని ఇలా అనేక రకాల ఫుడ్స్ సప్‌లై చేస్తున్నారు. వీటిని తినడానికి ప్రజలు సైతం ఆసక్తి చూపుతున్నారు. స్నేహితులు, కుటుంబసభ్యులతో హోటళ్లు, రెస్టారెంట్లకు వెళ్లి కూర్చుని తినే తీరిక లేకపోవడంతో వీటిని ఇంటికి తెప్పించుకుంటున్నారు.

మారుతున్న కల్చర్: ఒకప్పుడు కార్పొరేట్ కల్చర్ నగరాల్లోనే ఎక్కువగా కనిపించేది. హోం‌డెలివరీలు కూడా అక్కడే ఉండేవి. కల్చర్ మారుతోంది. జగిత్యాల జిల్లా కేంద్రం కావడంతో ఇక్కడ కూడా నగర కల్చర్‌కు పట్టణవాసులు మారుతున్నారు. సంగీత రెస్టారెంట్, ఫుడ్‌చాయిస్ వారు హోండెలివరీలు అందిస్తున్నాయి.



సమయం ఎంతో ఆదా

ప్రస్తుతం సమయం విలువ తెలిసిన వారు ఎక్కడో వెళ్లి తినడం కంటే ఇంట్లోనే ఉండి అర్డర్ చేస్తున్నారు. ఇందుకు హోం‌డెలివరీలు టైంను ఎంతో ఆదా చేస్తున్నాయి. నాణ్యమైన భోజనాన్ని ఫోన్‌ద్వారా అందించడంతో వినియోగదారుల్లో ఆసక్తి పెరుగుతోంది.

హోం‌డెలివరీ ఫోన్ నంబర్లు :

సంగీత్ ఫ్యామిలీ రెస్టారెంట్ : 77309 26666, 08724-226666

ఫుడ్‌చాయిస్ : 08724-221122

ఈ-ఆటోరిక్షా



జగిత్యాల: జగిత్యాల జిల్లాలోకి త్వరలో ఈ ఆటోరిక్షా రానుంది. లావట్ మోటార్స్ జైపూర్ కంపెనీ తయారు చేయగా జగిత్యాలకు చెందిన బోగ శ్రీనివాస్ సంతన్ షోరూం తెలంగాణ ఆథరైజ్డ్ డీలర్‌గా హక్కులు పొందారు. జగిత్యాలలో నే ప్లాంట్ ఏర్పాటు చేసి రిక్షాలు తయారు చేయనున్నారు.

- 8 గంటలు రీచార్జి చేసుకుంటే 100 కి.మీ మైలేజీ వస్తుంది.
- కరెంట్ 8 గంటలకు 4 యూనిట్లు ఖర్చుకాగా రూ.20 కరెంట్ బిల్లు వస్తుంది.
- 4+1 కేపాసిటీ కాగా ప్రారంభ ధర రూ.1.25 లక్షలు, ఆరునెలల వారంటీ ఉంటుంది.

పబ్లిక్ డిమాండ్

మరో బైపాస్‌రోడ్డు నిర్మించాలి



జగిత్యాల జిల్లాకేంద్రంగా రూపుదిద్దుకోవడంతో ట్రాఫిక్ పెరిగిపోయింది. ప్రస్తుతం ఉన్న బైపాస్‌రోడ్డు జగిత్యాల సిటీలోనే కలిసిపోయింది. అన్నిషాపులు, వాణిజ్యవ్యాపారాలన్నీ ఆ ప్రాంతం లోనే వెలిశాయి. దీంతో బైపాస్‌రోడ్డు నుంచి భారీ వాహనాలు వెళ్లాలన్నా ఇబ్బందికరంగా మారింది. మరో రోడ్డువేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తవు.

– కోటగిరి సాయిచరణ్, జగిత్యాల

వార్డు సమస్యలు... కౌన్సిలర్ వాయిస్

వార్డు నంబరు 25

జగిత్యాల: బల్దియా పరిధిలోని 25వ వార్డులో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఈ అవార్డులో పైప్‌లైన్ ఇంటర్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పైప్‌లైన్ యుద్ధప్రతిపాదికన వేసినప్పటికీ ఇంటర్ కనెక్షన్ ఇవ్వడం విస్మరించారు. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ వార్డులో 5 వేల జనా భా ఉండగా 2 వేల మంది ఓటర్లు ఉంటారు.


పైప్‌లైన్‌కోసం తవ్వి వదిలేయడంతో తేలిన కంకర

- ఈ వార్డులో ఇటీవల పైప్‌లైన్‌కోసం గాంధీ బొమ్మ వద్ద నుంచి బీట్‌బజార్ రోడ్డు వరకు రోడ్డును తవ్వి పైప్‌లైన్ వేశారు. కానీ ఇంటర్ కనెక్షన్ ఇవ్వ లేదు. దీంతో ఇబ్బందికరంగా మారింది. పైప్‌లైన్ సక్రమంగా పూడ్చకపోవడంతో కంకర తేలి ఇబ్బందికరంగా మారింది.
- ఈ వార్డుల్లో పందుల బెడద తప్పడం లేదు. దోమలు విపరీతంగా ఉన్నాయి. ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే కౌన్సిలర్ చొరవ చూపి ఖాళీ స్థలాలలో చెత్తాచెదారం తొలగించేలా చర్యలు చేపడుతున్నారు.
- హరితహారంలో మొక్కలు నాటాల్సినప్పటికీ ట్రీగార్డులు ఇవ్వడం లేదని హరితహారం నిర్వహించలేదు. ట్రీగార్డులు ఏర్పాటు చేసి మొక్కలు నాటేలా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.
- సీసీరోడ్లు అధ్వానంగా ఉన్నాయి. నల్లాల లైన్లకోసం తవ్వడంతో కంకర తేలింది. అధికారులు స్పందించి రోడ్లు వేయాలి.
- మంచినీటి సరఫరా అరకొరగానే ఉంటోంది. సమయం పెంచేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. కొన్ని చోట్ల మురికి నీరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పైప్‌లైన్ కనెక్షన్లు వెంటనే ఇవ్వాలి



ఇటీవల ఈ వార్డులో యుద్ధప్రతిపాదికన పైప్‌లైన్ వేశారు. కానీ కనెక్షన్ ఇవ్వకపోవడంతో వృథాగా ఉంది. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. హరితహారంకోసం ట్రీగార్డులు పంపిణీ చేయాలి.

– అవారి శివకేసరి బాబు, కౌన్సిలర్

డ్రైయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి



జగిత్యాల జిల్లాలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. జిల్లా కేంద్రం కావడంతో ట్రాఫిక్ మరింత పెరిగింది. అండర్ డ్రెయినేజీ సిస్టమ్ చేస్తే బాగుంటుంది. పురాతనమైనవి కావడంతో మురికి నీరంతా లోతట్టు ప్రాంతాలకు వెళ్లి నీట మునుగుతున్నాయి. అధికారులు చర్యలు చేపట్టాలి.

– అంబటి శంకర్, జగిత్యాల

స్టేడియంలో మరమ్మతు చేపట్టాలి



జిల్లా కేంద్రంలో ఉన్న ఏకైక మినీస్టేడియం అస్తవ్యస్తంగా తయారైంది. ఒకవైపు షాపింగ్ కాంప్లెక్స్ లోనికి చొచ్చుకురావడంతోపాటు చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతున్నాయి. అధికారులు మినీస్టేడియానికి మరమ్మతు చేపట్టాలి. అలాగే సాయంత్రం మందుబాబులకు నిలయంగా మారింది. చర్యలు చేపట్టాలి.

– బందుల శేఖర్, జగిత్యాల

కరీంనగర్‌లో వెల్‌నెస్ సెంటర్



భవనాన్ని పరిశీలిస్తున్న టీఎన్జీవో, జర్నలిస్టు సంఘం నాయకులు

కమాన్‌చౌరస్తా: ప్రభుత్వ, ఉద్యోగ విరమణ ఉద్యోగులతోపాటు జర్నలిస్టుల కోసం జిల్లా కేంద్రంలో త్వరలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేశం, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ నాగశేఖర్ తెలిపారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మారం జగదీష్‌తోపాటు జర్నలిస్టుల సంఘం నాయకులు విజయనర్సింహారావు, జి.శ్రీనివాస్ కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని భవనాన్ని శనివారం పరిశీలించారు. మారం జగదీష్ మాట్లాడుతూ అతి త్వరగా వెల్‌నెస్ సెంటర్ భవనానికి సంబంధించిన మరమ్మతులు పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలవాలని నిర్ణయించారు. టీఎన్జీవో నాయకులు కేంద్ర కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, జిల్లా ట్రెజరర్ వేముల రవీందర్, పట్టణ అధ్యక్షులు దారం శ్రీనివాస్‌రెడ్డి, మామిడి రమేష్, పోలు కిషన్, టి.నాగరాజు పాల్గొన్నారు.

1535 యూనియన్‌ను ఆదరించాలి

- తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వజీర్



ఎన్నికల గుర్తు పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రామగుండం: సెప్టెంబర్ 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్(ఈ–1535)ను అధిక మెజార్టీతో గెలిపించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ వజీర్ అన్నారు. కార్మికులనుద్దేశించి శనివారం మాట్లాడారు. ఇప్పటివరకు విద్యుత్ రంగ సంస్థల్లో కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణలో తమ యూనియన్ కృషి ఎంతగానో ఉందనే విషయం తెలిసిందేనన్నారు. యూనియన్ ఎన్నికల గుర్తు నక్షత్రం పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి కేపీ కృష్ణమోహన్, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఠాకూర్ జితేందర్‌సింగ్, రామగుండం బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ నజ్మీ, గుర్రం కుమారస్వామి పాల్గొన్నారు.

డీసీపీ వ్యాఖ్యలపై ముగిసిన విచారణ

కరీంనగర్‌లీగల్: హైకోర్టుపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై హైకోర్టు ఆదేశాలతో విచారణ చేపట్టిన జిల్లా న్యాయమూర్తి పార్థసారధి శనివారం పూర్తి చేశారు. పెద్దపల్లి డీసీపీ విజయేందర్‌రెడ్డి హైకోర్టుపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు న్యాయవాది నాగమణి, కిషన్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారించిన హైకోర్టు విచారణ జరిపి రెండు నెలల్లో రిపోర్టు పంపించాలని జిల్లా న్యాయమూర్తికి ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలతో ప్రతివాది డీసీపీతోపాటు పిటిషనర్లు నాగమణి, కిషన్‌రావు తదితరులకు గతనెల 29న హాజరు కావాలని జిల్లా న్యాయమూర్తి నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు తీసుకున్న ఇరు పార్టీలవారు జిల్లా న్యాయమూర్తి ముందు హాజరు కాగా.. విచారణ చేపట్టిన జిల్లా న్యాయమూర్తి పిటిషనర్ తరపున ఐదుగురిని విచారించారు. ప్రతివాది డీసీపీ తరపున ఆయన సహా నలుగురి విచారణ శనివారం పూర్తి చేశారు. డీసీపీతోపాటు మిగతా ముగ్గురి వాఙ్మూలం వారి పక్షాణ స్వీకరించిన న్యాయమూర్తి అనంతరం వారిని క్రాస్ ఎగ్జామినేషన్ పిటిషనర్లు చేయాల్సి ఉండగా.. పిటిషనర్ నాగమణి అనారోగ్య కారణంగా హాజరు కాలేదు. సమయం ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేసినా హైకోర్టు విధించిన సమయం ముగుస్తున్నందున న్యాయమూర్తి విచారణ పూర్తి చేశారు. రిపోర్టును హైకోర్టుకు పంపించనున్నారు.

50 కిలోల లడ్డూ



లడ్డూ తెస్తున్న భక్తులు

గోదావరిఖని(రామగుండం): గోదావరిఖని కృష్ణానగర్ ప్రాంతంలోని శ్రీ రామ యూత్ సభ్యులు శనిగల బాపు, శనిగల సాయికిరణ్ గణపతి నవ రాత్రోత్సవాల సందర్భంగా 50 కిలోల భారీ లడ్డును తయారు చేయించి యూత్ గణపతికి బహూకరించారు. లడ్డూ రూపొందించిన స్థానిక అర్జున్ స్వీట్‌హౌస్ ప్రదేశం నుంచి భారీ సంఖ్యలో యూత్ సభ్యులు డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. నాయకులు మాదన నారాయణ, తోట వేణు, శనిగల శ్రీనివాస్, రమేశ్, విష్ణు, రవితేజ, లక్కాకుల తిరుపతి, మనోజ్, నరేష్, శనిగల ఓదెలు, సురేష్ పాల్గొన్నారు.

46 మందికి హైకోర్టు నోటీసులు

అల్గునూర్(మానకొండూర్): భూవివాదం కేసులో తిమ్మాపూర్ మండలం అల్గునూర్‌కు చెందిన 46 మందికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పిటిషనర్ కథనం ప్రకారం.. అల్గునూర్ గ్రామానికి చెందిన వట్కాపురం శ్రీనివాస్ గ్రామంలోని 501, 511 సర్వే నంబర్లలో తమ భూమిని కొంతమంది ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్నారని హైకోర్టులో పిటిషన్ వేశారు. విచారణకు స్వీకరించినా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పిటిషనర్ పేర్కొన్న 46 మంది ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. నెల రోజుల్లో నోటీసులకు వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

అర్హులకు పదోన్నతులు కల్పించాలి

రామగుండం: పట్టణంలోని బీ–థర్మల్ విద్యుత్ కేంద్రంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో శనివారం తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్(టీఎస్‌పీఈఏ) ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రామగుండం బ్రాంచి కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడుతూ పదోన్నతుల్లో అర్హులైనవారికి అన్యాయం జరిగిందన్నారు. ఉద్యోగుల విభజన త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇంజినీర్లు శంకరయ్య, కిరణ్‌కుమార్, శ్రద్ధానంద, రాజేందర్, ఉదయ్‌కుమార్, పల్లవి పాల్గొన్నారు.

అంజన్న సేవలో సీఎం బంధువులు



కొండగట్టు(చొప్పదండి): ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధిలో శనివారం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వియ్యంకుడు శ్రీనివాసరావు కుటుంబసమేతంగా అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఏఈవో వారికి స్వామివారి చిత్రపటం అందించి సన్మానించారు.


సిరిసిల్లలో అన్నదాత రూపంలో ఆది దేవుడు

ఘనమైన పూజలు

వినాయక చవితి వచ్చిందంటేచాలు చిన్నాపెద్ద తేడా లేకుండా అంతటా ఆది దేవునికి ఘనమైన పూజలే. తొమ్మిది రోజులు, 11 రోజులపాటు నిర్వహించే ఈ వేడుకల్లో రోజూ పండుగే. విఘ్నాలు తొలగించే ఆ విఘ్నరాజును వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించి తీరొక్క పూజలు చేస్తారు. రోజురోజుకు వేడుకల నిర్వహణ వ్యయం పెరుగుతున్నా ఖర్చుకు వెనుకాడకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి నేటి వరకు గణనాథునికి ఘనమైన పూజలుచేస్తున్న సంఘాలు, భక్తులపై ఈవారం వినాయక స్పెషల్..


పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సిరిసిల్లలో కొలువుదీరిన వినాయకుడు

ఆదర్శం.. కోరుట్ల పద్మశాలి సంఘం

- 57 ఏళ్లుగా గణపయ్యకు పూజలు

కోరుట్ల: అరవై ఏళ్ల క్రితం బీడీ పరిశ్రమ కోరుట్లలో వేళ్లూనుకుంటున్న సమయం. మహారాష్ట్ర నుంచి వచ్చిన ఓ బీడీ యజమాని కంపెనీలో వినాయక నవరాత్రోత్సవాలు నిర్వహించారు. ఆ ఉత్సవాల స్ఫూర్తిగా కోరుట్లకు చెందిన పద్మశాలీ సంఘం నాయకులు ఎక్కల్‌దేవి లక్ష్మణ, కస్తూరి ఎల్లప్ప పద్మశాలీ సంఘం తరపున వినాయక నవరాత్రోత్సవాలకు శ్రీకారం చుట్టారు.

అప్పుడే.. మట్టి గణపతి

ఆ కాలంలో గణపతి ప్రతిమలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే సంస్కృతి లేదు. ఇళ్లలో మట్టితో తయారు చేసిన విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజలు నిర్వహించేవారు. బీడీ కంపెనీ స్ఫూర్తితో పద్మశాలి సంఘం అధ్వర్యంలో మొదటగా మట్టి గణపతిని 1960 సంవత్సరంలో ప్రతిష్ఠించారు. సుమారు 15 ఏళ్లపాటు మట్టి గణపతిని కొలిచారు. అనంతరం పద్మశాలి సంఘం తరపున ఇత్తడి ప్రతిమను తయారు చేయించి ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.


కోరుట్లలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడు

ఆకట్టుకునే గుజరాతీల నృత్యాలు..

పద్మశాలి సంఘం అధ్వర్యంలో నిర్వహించే నవరాత్రోత్సవాల్లో తొమ్మిది రోజులపాటు ఇక్కడి బీడీ కంపెనీలు స్థాపించిన యజమానుల కుటుంబ సభ్యులు గుజరాతీ నృత్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ప్రతీరోజు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు పెద్ద ఎత్తున అన్నదానం చేస్తారు.

ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలు

– చిలుక గంగారాం, పద్మశాలి సంఘం, అధ్యక్షుడు, కోరుట్ల

పద్మశాలి సంఘం అధ్వర్యంలో గణేశ్ ఉత్సవాల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాం. 60 ఏళ్ల క్రితం అప్పటి సంఘం నాయకులు ఇచ్చిన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఉత్సవాలు కొనసాగిస్తున్నాం. తొమ్మిది రోజులు వినూత్న కార్యక్రమాలతో ఉత్సవాలు జరుపుతాం.

ఏడు దశాబ్దాలుగా ఉత్సవాలు

- సిరిసిల్లలో 70 ఏళ్లుగా వినాయక ఉత్సవాలు
- పూర్వీకుల బాటలో.. నేటి తరాలు

సిరిసిల్లటౌన్: దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరంలోనే కార్మికక్షేత్రం సిరిసిల్లలో తొలిసారిగా వినాయక చవితి వేడుకలు ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితోనే ఏడు దశాబ్దాలుగా సంబురాలు కొనసాగుతున్నాయి. తొలుత వినాయకున్ని ఇక్కడ అత్యధిక సంఖ్యలో ఉండే పద్మశాలి సామాజిక వర్గానిది కాగా..రెండోది వైశ్యులకు చెందినదిగా చరిత్రకారులు చెబుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన రోజును పురస్కరించుకుని అప్పటి ప్రముఖులు లోక కల్యాణార్థం వేడుకలను ఏటా జరిపేందుకు సంఘాలుగా ఏర్పడి వేడుకలను అంకురార్పణ చేశారు.

పద్మశాలీలదే.. తొలి గణపతి..

సిరిసిల్ల పట్టణంలో అత్యధిక శాతం ఉండే పద్మశాలి సామాజికవర్గం వారే తొలిసారిగా గణపతి ఉత్సవాలను నిర్వహించారు. స్థానిక గాంధీచౌక్‌లో అప్పటి పుర ప్రముఖులు రుద్ర శంకరయ్య, మడూరి అంబాజీ, భీమనాథిని నారాయణ, కుడిక్యాల రాజారాం, ఎలగొండ నారాయణ తదితరులు సమాజ సేవా సంఘాన్ని ఏర్పాటు చేసి పట్టణంలో మొదటి గణపతిని ప్రతిష్టించి వేడుకలను నిర్వహించారు. ఈసంఘంలో ఇతర కులస్థులు కూడా కలిసి వేడుకల్లో పాల్గొనేవారు. తర్వాత పట్టణం చేనేత ఉత్పత్తుల ఖిల్లాగా మారడంతో సహకార సంఘాలతో పాటుగా పద్మశాలి సంఘాన్ని ఏర్పాటు చేసి అందులోనే సమాజ సేవా సంఘాన్ని విలీనం చేశారు. 1947 నుంచి ఇక్కడ ఉత్సవాలను ఏటా నిర్వహించడం విశేషం. నాటి సమాజ సేవా సంఘం నుంచి ఆవిర్భవించిన పద్మశాలి సంఘం ప్రస్తుతం మార్కండేయ ఆలయం, పద్మశాలి కల్యాణ మండపంతోపాటు ఇతర సామాజిక కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తూ వస్తుంది. ప్రస్తుతం స్థానికి మార్కండేయ భవనంలో వినాయక చవితి ఉత్సవాలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరుపుతుండగా అధ్యక్షుడిగా కట్టెకోల లక్ష్మీనారాయణ ఉన్నారు.


వర్తకసంఘం ఆధ్వర్యంలో వినాయకుడు

వైశ్యులదీ ప్రత్యేకం..

పట్టణంలో ప్రతిష్ఠించే రెండో గణపతిగా సిరిసిల్ల వర్తక సంఘానికి పెట్టింది పేరు. పద్మశాలీలు నిర్వహించిన తొలి వేడుకలను అనుసరించి వైశ్యులు కూడా సంఘాన్ని ఏర్పాటు చేసుకుని 1948లో వర్తకసంఘం ఏర్పాటు చేశారు. స్థానిక పెద్దబజారు హనుమాన్ ఆలయంలో రేకుల షెడ్డులో ఏర్పాటు చేసిన ఏటా వినాయక నిమజ్జనానికి రెండ్రోజులు ముందుగా సిరిసిల్లలో రోషన్లు(భారీ సెట్టింగులు, ప్రత్యేక అలంకారాలు చేయడం)ఆనవాయితీ. ఈక్రమంలోనే వర్తకసంఘంవారు వినాయకుడికి ఇష్టమైన పిండి పదార్థాలను వందల సంఖ్యలో చేస్తూ...నైవేద్యం చేయడం ప్రత్యేకత. తొలితరంలో గాండ్ల వీరయ్య నేతృత్వంలో.. పుల్లూరి బుచ్చారాం, ఎరుకల నర్సయ్య, కొడిమ్యాల తిరుపతి, పుల్లూరి లక్ష్మీనారాయణ, కాచం చిన్నభూమయ్య, చేపూరి విఠల్ కలిసి ఈసంఘాన్ని స్థాపించి ఉత్సవాలు జరుపున్నారు. ఈఏడాదితో 70వ వార్షికోత్సవం జరుపుతున్న వర్తకసంఘానికి ప్రస్తుతం తమిశెట్టి ప్రసాద్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

నాలుగుతరాలు.. నూరేళ్లు

పెద్దపల్లి: పెద్దపల్లి పట్టణంలోని కంచరి బావి పక్కనున్న ఆంజనేయస్వామి ఆలయంలో నూరేళ్లకుపైగా వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నారు. ప్రస్తుతం ఆలయ ధర్మకర్తలుగా ఉన్న బాలకిషన్ జాకోటియా తండ్రి శంకర్‌లాల్ జాకోటియా, ఆయన తండ్రి శ్రీకిషన్‌లాల్, నాలుగోతరానికి చెందిన జమ్మర్‌లాల్ ఈ ఉత్సవాలను ప్రారంభించారు. పట్టణంలో తొలి నవరాత్రి ఉత్సవాలు ఇక్కడే మొదలయ్యాయి. పట్టణానికి చెందిన భక్తులు ఇక్కడి ఆలయానికి చేరుకుని వారం రోజులు సప్తాహ ఉత్సవాల్లో పాల్గొనేవారని చెబుతున్నారు. ఇలా వారం రోజులు గడిచిన తర్వాత నిమజ్జన సమయంలో తమ ముత్తాత మరికొందరు భక్తులతో కలిసి సైకిల్‌పై విగ్రహాన్ని ఊరేగించి, ఆ తర్వాత నిమజ్జనం చేసేవారంటున్నారు.


పెద్దపల్లిలోని ఆంజనేయ స్వామి దేవాలయం

సైకిల్ రిక్షాలో..

– బాలకిషన్ జాకోటియా, ధర్మకర్త

మా తాత శ్రీకిషన్‌లాల్ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని సైకిల్ రిక్షాలో ఊరేగించాం. ఆలయ నిర్మాణంలో తమ తరాలకు చెందిన కుటుంబీకులే ముందున్నారు. అందుకే వరుసగా ముత్తాత తరం నుంచి ఆలయధర్మకర్తలుగా ఉంటూ గణపతి నవరాత్రి ఉత్సవాలనూ నిర్వహిస్తున్నాం. పట్టణంలో తొలి 20 ఏళ్ల కాలంపాటు ఒకే ఒక్క విగ్రహం ఉండేదని మా తాత చెప్పారు. ఆ తర్వాతనే శివుడి గుడిలో, తెనుగువాడలో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

అన్నదాత సుఖీభవ


అన్నదానం నిర్వహిస్తున్న గంజి జైపాల్‌రెడ్డి

వేములవాడ: గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణానికి చెందిన ఓ మెస్ నిర్వాహకుడు గంజి జైపాల్‌రెడ్డి ఏటా తొమ్మిది రోజులు తొమ్మిది మంటపాల వద్ద అన్నదానం చేస్తూ పేదల కడుపునింపుతున్నారు. దశాబ్ద కాలంగా ఏటా అన్నదానం చేస్తూ అన్నదాతగా గుర్తింపు పొందారు. ఆంధ్రాబ్యాంకు చౌరస్తాలోని గణేశ్ మంటపం నుంచి మొదలుకుని, విశ్వబ్రాహ్మణ వీధి, మార్కెట్ ఏరియా తదితర ప్రాంతాల్లో వినాయక చవితి నుంచి మొదలుకుని నిమజ్జనం వరకు ప్రతీరోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒక్కో చోట దాదాపు 200 మందికిపైగా పేదలకు అన్నదానం చేస్తున్నారు.



గడప రఘుపతిరావు, కొత్తలింగంపేట, చందుర్తి మండలం, రాజన్న సిరిసిల్ల



అల్లెంకి సృజన్ కుమార్ వీణవంక, కరీంనగర్



తమ్మిశెట్టి రమేశ్‌బాబు, కట్టరాంపూర్, కరీంనగర్

వినాయక స్పెషల్



తాము తయారు చేసిన మట్టి గణపతితో ఎంపీపీఎస్ మల్లారం 4వ తరగతి విద్యార్థులు, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా



యూపీఎస్ పోసానిపేట విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కథలాపూర్ మండలం, జగిత్యాల



ముల్క శ్రీకాంత్ అండ్ ఫ్రెండ్స్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం

మట్టి గణపతి



నూతి సురేశ్, వెల్ది, మానకొండూర్ మండలం, కరీంనగర్



ఎం. రమేశ్‌శర్మ, రాయికల్, జగిత్యాల



లావుడ్య నగేశ్, తుర్తి, కథలాపూర్ మండలం, జగిత్యాల జిల్లా



బి. నరేశ్, మోతుకురావుపేట మేడిపల్లి మండలం, జగిత్యాల



నలుమాచు చంద్రశేఖర్, శ్రీ షిర్డీసాయి భక్తమండలి ప్రెసిడెంట్, కరీంనగర్



బుర్ర కుమార్, సూపర్‌బజార్, హుజూరాబాద్



జెడ్పీహెచ్ఎస్ నమిలికొండ ఉపాధ్యాయులు, విద్యార్థులు, కొడిమ్యాల మండలం, జగిత్యాల



అమలాపురపు రూపిక, సోహల్య, పెద్దపల్లి



పి. శ్రీలేఖరెడ్డి కట్టరాంపూర్, కరీంనగర్



శ్రీరామో
అశోక్‌నగర్,





గణేశ్ నవరాత్రులు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్లాస్టర్‌ఆఫ్ పారీస్‌తో తయారు చేసిన గణనాథులతో కాలుష్యం ఏర్పడుతుందని విస్తృత ప్రచారం చేయడంతో ప్రజల్లో అవగాహన పెరిగింది. దీంతో చాలా మంది మట్టిగణపతిని ప్రతిష్ఠించడానికే మొగ్గు చూపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లోని భక్తులు ఇళ్లల్లో, మండపాల్లో మట్టి గణపతులను నెలకొల్పారు. ఈ సందర్భంగా మట్టి గణపతులతో దిగిన సెల్ఫీ దృశ్యాలు సాక్షికి పంపించారు.



వి. భవానీ,
భగత్‌నగర్, కరీంనగర్



రుచిత, వర్షిత,
ముస్తాబాద్, రాజన్న సిరిసిల్ల



ఫ్రెండ్స్ స్టార్ యూత్,
పైడిమడుగు, కోరుట్ల మండలం, జగిత్యాల



గాదెపల్లి శేఖర్, దివ్య, చింటు
నర్సింహులపల్లి, కొడిమ్యాల మండలం, జగిత్యాల



వి. హర్షిణి పటేల్,
పవర్‌హౌస్‌కాలనీ, గోదావరిఖని



యెల్మల వెంకటేష్, పోతారం,
కథలాపూర్ మండలం, జగిత్యాల



మార్కండేయ ఉత్సవ సమితి
బోయినపల్లి, రాజన్న సిరిసిల్ల



జి. రాకేశ్, లేపాక్షి రెసిడెన్సీ,
కట్టరాంపూర్, కరీంనగర్



కొండ మల్లేశం
సుల్తానాబాద్, పెద్దపల్లి



జి. మౌనిక
పాతబజార్, కరీంనగర్



...జ అశోక్
...కరీంనగర్



అశోక్‌రెడ్డి
విఠల్‌నగర్, గోదావరిఖని



పి. సిద్ధార్థ, రాంచంద్రాపూర్ కాలనీ,
భగత్‌నగర్ కరీంనగర్



కందుల రాంచరణ్‌తేజ్, సంధ్యారాణి,
లింగాపూర్, రామగుండం జెడ్పీటీసీ సభ్యురాలు



తిప్పాపూర్‌లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన 16 అడుగుల గణనాథుని విగ్రహం

పదేళ్లుగా ఉత్సవాలు..

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం తిప్పాపూర్ గ్రామంలో పదేళ్లుగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. 25 మంది సభ్యులు ఉత్సవాల నిర్వహణలో ఏటా ప్రత్యేకత చాటుకుంటున్నారు. మెదటి సంవత్సరంలో ఆరు ఫీట్ల గణపతి విగ్రహం ప్రతిష్ఠించారు. తర్వాత ఏటా ఒక ఫీట్ చొప్పున ఎత్తు పెంచుతూ వస్తున్నారు. ప్రస్తుతం పదో వార్షికోత్సవం సందర్భంగా ఈఏడాది 16 అడుగుల విగ్రహం ప్రతిష్ఠించారు. ఏటా హైదరాబాద్‌లోని దూల్‌పేటలో విగ్రహాన్ని తయారు చేయిస్తున్నారు. ఈసారి విగ్రహానికి రూ.80 వేలు వెచ్చించినట్లు తెలిపారు. విగ్రహం ఊరేగించేందుకు ఈసారి రూ. 60 వేలతో ప్రత్యేకంగా ట్రాలీ చేయించారు. వినాయక చవితి నుంచి మొదలు నిమజ్జనం వరకు రూ.2.60 లక్షలు వరకు ఖర్చవుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఏటా ఘనంగా ఉత్సవాలు..

–అక్కపల్లి విజయ్‌కుమార్, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు

అన్ని రేట్లు పెరగడంతో గత సంవత్సరం కంటే ఈసారి ఖర్చు పెరిగింది. అయినా వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపం రాకుండా చూస్తున్నాం. ఉత్సవాల కోసం గ్రామంలో చందాలు వసూలు చేస్తాం. మిగతా ఖర్చులు అసోసియేషన్ తరఫున భరిస్తాం.



బోయినపల్లి బస్టాండ్‌లో కొలువైన మట్టి గణపతి

అదిరిపోయే సెట్టింగ్‌లు..

కరీంనగర్‌కల్చరల్: గణపతి బప్పా మోరియా అంటూ చిన్న పెద్ద తారతమ్యం లేకుండా తొమ్మిది రోజులు భక్తి శ్రద్ధలతో జరుపుకునే వినాయక చవితి వేడుకల కోసం కరీంనగర్‌లోని వివిధ కాలనీల్లో మండపాలను కలకత్తా క్లాత్ సెట్టింగ్‌లతో సినిమా స్టెటింగ్‌లను మించి రూపొందించారు. కరీంనగర్‌లోని టవర్ సర్కిల్, ప్రకాశం గంజ్, బోయివాడలో కలకత్తా క్లాత్ డేకరేషన్ కళాకారులు గత 10, 15 రోజులు గా రాత్రిబవళ్ల శ్రమించి అద్భుతమైన మండపాలు నిర్మించారు.



టవర్ సర్కిల్‌లో వినాయక మండపం



గంజ్‌లో వినాయక మండపం

33 ఏళ్లుగా..

బోయినపల్లి(చొప్పదండి): బోయినపల్లిలో శాతవాహన యువజన సంఘం యువకులు 33 ఏళ్లుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఏటా కొత్త ఉత్సాహంతో యువకులు కొంగొత్త రీతిలో వినాయకుని ప్రతిమను ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. ఈ ఏడు అందమైన మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి విశేష పూజలు చేస్తున్నారు. మొదట స్నేహ బృందం ఆధ్వర్యంలో 1984 ప్రాంతంలో అప్పటి యువకులు బస్టాండ్ ప్రాంతంలో గణపతి మండపం తయారు చేసి నవరాత్రి ఉత్సవాలు ప్రాంభించారు. అదే స్నేహబృందం ఇపుడు శాతవాహన యువజన సంఘంగా మారి ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. 1984లో యువకులుగా ఉన్న వారు మొదలు పెట్టిన ఆనవాయితీని ఇప్పటికీ యువకులు కొనసాగిస్తున్నారు. మంటపాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. 33 ఏళ్లుగా బస్‌షెల్టర్ ప్రాంతంలో ఒకే చోట ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఏటా విగ్రహాలను దాతలు సమకూరుస్తున్నారు.

35 ఏళ్లుగా గణపతి సేవలో..

వేములవాడ: గణేశ్ నవరాత్రోత్సవాల్లో వేములవాడ వాసులు ప్రత్యేకత చాటుకుంటున్నారు. పట్టణంలోని ఆంధ్రాబ్యాంకు చౌరస్తాలో ప్రతాప రామకృష్ణ నేతృత్వంలో 35 ఏళ్లుగా గణపతి నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రకృతిని ఆరాధించే విధంగా మంటపాన్ని మొక్కలతో అందంగా రూపొందిస్తున్నారు. 1982 నుంచి క్రమం తప్పకుండా వినాయక విగ్రహం ప్రతిష్ఠిస్తున్నామని తొమ్మిది రోజులు నిత్యం అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రతాప రామకృష్ణ తెలిపారు. ఇందులో ప్రతీరోజు పది మంది దంపతులు పాల్గొంటారని చెప్పారు. రోజూ పేదలకు అన్నదానం చేస్తామని పేర్కొన్నారు. ప్రతీరోజు సాయంత్రం తీరొక్క ప్రసాదం స్వామివారికి నైవేద్యంగా సమర్పించి భక్తులకు పంపిణీ చేస్తామని చెప్పారు. వినాయక చవితికి ఒకరోజు ముందు మట్టి



గణేశ్ మండపంలో పూజలు నిర్వహిస్తున్న దంపతులు

గణపతులను పంపిణీ చేయడంతోపాటు మరుసటి రోజున వందమంది మహిళలకు రెండు కనుములు, ఐదు గాజులు, ఒక పూలదండతోపాటు ప్రసాదాలు అందజేస్తున్నట్లు వివరించారు. గణపతికి ఇష్టమైన మంగళవారం గణపతి హోమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

నాలుగేళ్లుగా మట్టి వినాయకుడే

వేములవాడ జాత్రాగ్రౌండ్‌లోని యంగ్‌స్టార్ వర్తక సంఘం ఆధ్వర్యంలో 25 ఏళ్లుగా గణపతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నాలుగేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేస్తున్నామని నిర్వాహకులు హింగె కుమార్, భాస్కర్, వేణు, రమేశ్, శ్రీనివాస్, ఈశ్వర్ తెలిపారు. ఏటా హైదరాబాద్‌లోని హయత్‌నగర్ నుంచి విగ్రహాన్ని తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. వ్యయప్రయాసలకోర్చి మట్టి విగ్రహాన్ని తెప్పించి పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదట తలా రూ.10 పోగు చేసుకుని ఉత్సవాలు నిర్వహించేవారమని పేర్కొన్నారు. ఇప్పుడు ఎవరినీ ఇబ్బందులు పెట్టకుండా తమకుతాముగానే నిధులు సమకూర్చుకుని ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. వీరి ఐకమత్యానికి పట్టణవాసులు సైతం జేజేలు పలుకుతున్నారు.



29 ఏళ్లుగా ఏర్పాటు చేస్తున్న గణపతి మండపంలో పూజలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులు, యూత్ అధ్యక్షుడు తిరుమల్‌రెడ్డి దంపతులు

ప్రతాప యూత్ ప్రత్యేకం

హుజూరాబాద్: హుజూరాబాద్ పట్టణంలోని ప్రతాప యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1988 నుంచి గణేశ్ నవరాత్రోత్సవాలను వైభంగా నిర్వహిస్తూ ప్రత్యేకత చాటుతున్నారు. ఉత్సవాల నిర్వహణ మొదట్లో 5 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, మారుతున్న కాలానికనుగుణంగా యూత్ సభ్యులు ప్రతి ఏడాది రెండు, మూడు అడుగుల ఎత్తును పెంచుతూ విగ్రహన్ని నెలకొల్పుతున్నారు. ఈ ఏడాది 15 ఫీట్ల ఎత్తు, 13 ఫీట్ల వెడల్పుతో రూపొందించిన భారీ వినాయక విగ్రహన్ని ప్రతిష్ఠించారు. మండపాన్ని ఏటా ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దుతున్నారు. యూత్ అధ్యక్షుడు ప్రతాప తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో సంస్కృతి, సంప్రదాయ , భక్తి కార్యక్రమాలను నిర్వహిస్తూ కాలనీ వాసుల మన్ననలు అందుకుంటున్నారు.


హై..హై వినాయక


సిరిసిల్లటౌన్: లోక నాయకుడు వినాయకుడు కార్మిక క్షేత్రం సిరిసిల్లలో రైతు రూపంలో దర్శనమిస్తున్నాడు. పద్మనగర్ హిందూ సేవక్ సమితి ఆధ్వర్యంలో మట్టితో తయారు చేసిన ఈ వినాయకుడు కాడెడ్లతో పొలం దున్నుతున్నట్లుగా చిత్రకారుడు అందంగా మలిచాడు. ఏటా మట్టి విగ్రహాలను ప్రతిష్టించే ఈ సంఘం ప్రతినిధులు ఈసంవత్సరం కూడా అదే బాటను అనుసరించారు. హైదరాబాద్ కూకట్‌పల్లి ప్రాంతం నుంచి పది అడుగుల మట్టి విగ్రహాన్ని తీసుకొచ్చి ప్రతిష్ఠించారు. మట్టితో చేసిన విగ్రహం విభిన్న రూపంలో ఉండటం హైలెట్‌గా నిలిచింది.


అవగాహన పెంచాలనే..

మట్టి ప్రతిమలనే పూజించాలని ప్రజల్లో అవగాహన కల్పించడానికే కృషి చేస్తున్నాం. పర్యావరణ పరిరక్షణను యువత బాధ్యతగా తీసుకోవాలి. ఏడేళ్లుగా మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠిస్తున్నాం. గతేడాది కొన్ని విగ్రహాలను తీసుకొచ్చి అందించాం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల మాదిరిగానే మట్టి వినాయకులు ఆకట్టుకుంటున్నాయి. – వడ్లకొండ సాయి, సంఘం ప్రతినిధి

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి




చుక్కలు కలపండి.. రంగులు వేయండి



మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది







జబ్‌హరీ..మెట్‌సెజల్: దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30

లై : శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00

ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00

దర్శకుడు: నటరాజ్(జగిత్యాల– 221263) 11.00, 2.00, 6.00, 9.00

నేనే రాజు నేనే మంత్రి: శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

కేవీ.సురేందర్‌కు అభినందనలు



జగిత్యాల: పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కెవి.సురేందర్‌కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం జాతీయ పురస్కారాన్ని ప్రకటించింది. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సురేందర్‌ను అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సురేందర్‌కు జాతీయస్థాయి అవార్డురావడం అభినందనీయమని ఇది జగిత్యాల జిల్లాకు గర్వకారణమన్నారు.

విద్యార్థిని అదృశ్యం

జగిత్యాల క్రైం: జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అధ్యాపకుడు ప్రశాంత్ ఎత్తుకెళ్లాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. మల్యాల మండలం రాంపూర్‌కు చెందిన లక్ష్మీపతి–నర్సవ్వ దంపతులు జగిత్యాల పట్టణంలోని బీట్‌బజార్‌లో నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె జిల్లా కేంద్రంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. అదే కళాశాలలో అధ్యాపకుడిగా పని చేసే ప్రశాంత్ శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటికి వెళ్లి విద్యార్థిని బండిపై తీసుకొని వెళ్లిపోయాడు. విద్యార్థిని కుటుంబ సభ్యులు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధ్యాపకుడితోపాటు అదృశ్యమైన విద్యార్థిని కోసం పోలీసులు ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు.

కొలువుదీరిన గణనాథులు



జగిత్యాలటౌన్ : జంబిగద్దె యూత్ ఆసోసియేషన్ వినాయకుడు

జగిత్యాలటౌన్/జగిత్యాల రూరల్: నవ రాత్రోత్సవాలకు వినాయకులు వివిధ మంటపాల్లో కొలువుదీరారు. జగిత్యాల పట్టణంలో సుమారు 400లకుపైగా విగ్రహాలు నెలకొల్పారు. జగిత్యాల మండలంలోని 31 పంచాయతీల్లో గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధరూర్ గ్రామంలో టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్‌శాఖ చైతన్య కళాబృందం ఆధ్వర్యంలో 360 మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. తాటిపల్లి గ్రామంలో రూరల్ ఎస్సై కిరణ్‌కుమార్ 60 మంది విగ్రహాలు పంపిణీ చేశారు. కళాబృందం అధికారి మల్లయ్య, రమేశ్ పాల్గొన్నారు.

మేడిపెల్లి(వేములవాడ): మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి.

రాయికల్ : రాయికల్ లయన్స్‌క్లబ్, రాయికల్ ఉపసర్పంచ్ మ్యాకల రమేశ్ ఆధ్వర్యంలో 100 మట్టి గణపతులను వితరణగా అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బత్తిని చిన్నభూమయ్య, జిల్లా నాయకులు మోర హన్మాండ్లు నాయకులు కొయ్యడి మహిపాల్‌రెడ్డి, ఎలిగేటి అనిల్, ఎద్దండి దివాకర్ పాల్గొన్నారు.

మతసామరస్యాన్ని చాటిన మెనార్టీ సెల్ అధ్యక్షుడు మున్నా



రాయికల్ : మండల కేంద్రంలోని ఐదు యువజన సంఘాలకు కాంగ్రెస్ మైనా ర్టీసెల్ అధ్యక్షుడు మున్నా ఒక్కో గణపతికి 5 కిలోల చొప్పున లడ్డూను అందించి మతసామరస్యాన్ని చాటాడు. మున్నా ను పలువురు అభినందించారు.



మేడిపెల్లి : కల్వకోటలో గంగపుత్ర సంఘం వినాయకుడు



జగిత్యాల రూరల్: సంజయ్ పూజలు





జగిత్యాలటౌన్ : యువబాయ్స్ యూత్, పద్మశాలి భక్తజన మండలి వినాయకులు

రసవత్తరంగా క్రీడాపోటీలు

జగిత్యాల టౌన్: జిల్లాలో జరుగుతున్న 63వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–19 జూనియర్ కళాశాలల పోటీలు రసవత్తరంగా జరిగాయి. మినీస్టేడియంలో జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన బాలబాలికలకు వాలీబాల్, హ్యాండ్‌బాల్, టెన్నికోయిట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వరంగల్ ఆర్‌జేడీ సుహాసిని పర్యవేక్షించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శి మధుజాన్సన్, పీఈటీలు పాల్గొన్నారు.

కార్మికుల కృషితోనే నాణ్యమైన విద్యుత్

గిత్యాల: తెలంగాణ రాష్ట్ర జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలో పని చేస్తున్న కార్మికుల వల్లే తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ అందుతోందని టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. స్వాగత్ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక జిల్లా సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యుత్‌శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేశారని, ఉద్యోగులకు 20 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. వచ్చేనెల 8న జరిగే కార్మిక సంఘం ఎన్నికల్లో టీఆర్‌ఎస్ అనుబంధ సంఘాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం సంజయ్‌కుమార్‌ను గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం టీఆర్‌ఎస్‌లో పలువురు చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కెవి.జాన్సన్, సెక్రటరి ప్రకాశ్ పాల్గొన్నారు.



టీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సంజయ్

Zone Guide

నేడు కబడ్డీ పోటీలు

రాయికల్: మండల కేంద్రంలోని భవాని భారత్ యూత్ ఆధ్వర్యంలో పట్టణస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గంగాధర్, వాసం ప్రసాద్, పులి రమేశ్ శనివారం తెలిపారు.

29 నుంచి మండల స్థాయి క్రీడలు

రాయికల్: మండలంలోని భూపతిపూర్‌లోని ఉన్నత పాఠశాలలో ఈనెల29 నుంచి 31 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో శ్యామ్‌సుందరాచారి తెలిపారు. 29న బాలికలకు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, 30న బాలబాలికలకు అథ్లెటిక్స్, 31న బాలురకు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీలు బందెల శ్రీనివాస్, గంగాధర్, సుజాత, దేవేందర్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

బీర్‌పూర్: తహసీల్దార్ కార్యాలయంలో 13 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఎంపీపీ కొల్ముల శారద అందజేశారు. తహసీల్దార్ రాజేందర్, నాయబ్ తహసీల్దార్ కిరణ్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ ముప్పాల రాంచందర్‌రావు, సర్పంచ్‌లు కోనపల్లి అనిత, చెర్పూరి నీరజ, రంగు సులోచన, దోసారపు జమున, ముక్క శంకర్, ఎంపీటీసీలు మసర్తి జమున, చెట్లజల, అజ్మీరా సునీత, ఆర్‌ఐ ముఖ్తార్ అలీ, వీఆర్వోలు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో జిల్లా ఫస్ట్

సారంగాపూర్/బీర్‌పూర్: గొల్ల, కుర్మలు ఆర్థికంగా ఎదగడానికి ప్రవేశపెట్టిన గొర్రెల అభివృద్ధి పథకంలో కింద గొర్రెల యూనిట్ల పంపిణీలో జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి అశోక్ రాజు అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంతోపాటు బట్టపల్లి, బీర్‌పూర్ మండలంలోని కమ్మునూర్, తుంగూర్, కండ్లపల్లి గ్రామాల్లో శనివారం లబ్ధిదారుల యూనిట్లను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ గొర్రెలు అనారోగ్యానికి గురికాకుండా అవసరమైన మందులను, వ్యాక్సిన్‌లను అందిస్తున్నామని పేర్కొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండల పశువైద్యాధికారులు శిరీష, రమ్య ఉన్నారు.

నాలుగు తులాల బంగారం అపహరణ

జగిత్యాలక్రైం: జగిత్యాల జిల్లాకేంద్రంలో కాలినడకన వెళ్తున్న ఓ వృద్ధురాలిని సారు రమ్మంటున్నాడని నమ్మించి ఆమె మెడలో ఉన్న 4తులాల బంగారాన్ని దోచుకెళ్లారు. మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన పీసు నర్సవ్వ(70) అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతోంది. జగిత్యాల మండలం మోతె గ్రామంలో ఉన్న తన కూతురు ఏలేటి సత్తవ్వ వద్దకు వెళ్లి ఆస్పత్రిలో చూపించుకుంటానని చెప్పి ఇంట్లోంచి వెళ్లింది. జగిత్యాల తహసీల్ చౌరస్తాలో ఆటో దిగిన అనంతరం జంబిగద్దె వైపు వెళ్తుండగా.. గుర్తుతెలియని ఓ వ్యక్తి వచ్చి నిన్ను సారు రమ్మన్నాడని చెప్పి మార్కెట్ రోడ్ వైపు తీసుకెళ్లి ఓ సందిలో ఆమె మెడలో ఉన్న 2 తులాల పుస్తెలతాడు, రెండు తులాల నల్లపూసల హారం తీసుకొని చిత్తు పేపర్‌లో ఇసుక కట్టి జాగ్రత్తగా ఇంటికి తీసుకెళ్లమని పంపించాడు. కొంత దూరం వెళ్లిన నర్సమ్మ తన చేతిలో ఉన్న పేపర్‌ను విప్పి చూడగా..అందులో ఇసుక ఉండడంతో లబోదిబోమంటూ విలపించింది. బాధితురాలు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

‘ప్లానింగ్ అండ్ ద పూర్’ గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో ‘లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)’ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. ‘బాంబే ప్రణాళిక’కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. ‘దీర్ఘదర్శి ప్రణాళిక’కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. ‘ప్లానింగ్ అండ్ ద పూర్’ అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
4) అమర్త్యసేన్

25. ‘కిసాన్ క్రెడిట్ కార్డ్’ పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	**స్థాపించిన సంవత్సరం**
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. ‘వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది’ అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2

ఆదివారం | ఆగస్టు | 27 | 2017 సాక్షి

Who is the author of "I Do What I Do"?




N. Vijayender Reddy

Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble





8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు

స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.



అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:

8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు– ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు

1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.

ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు చేయాలి

ధర్మపురి: జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ధర్మపురిలోని ఆర్అండ్బీ వసతి గృహంలో మెడికల్ కళాశాల సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. మెడికల్ కళాశాల సాధన కోసం తీర్మానించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. పార్టీలకతీతంగా చేస్తున్న పోరాటం ముఖ్యమంత్రికి చేరేలా కృషి చేయాలని కోరారు. అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులందరికీ విజ్ఞాపన పత్రాలు అందజేయాలని పేర్కొన్నారు. ధర్మపురి, జగిత్యాల, కోరుట్ల, చొప్పదండి నియోజకవర్గాల సమన్వయంతో కార్యక్రమాలను చేపట్టాలని తీర్మానించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు సాగర్రావు, పీఆర్ చాంబర్ అధ్యక్షుడు కిషన్రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, జిల్లా నాయకులు గడ్డం భాస్కర్రెడ్డి, బాల శంకర్ భోగవెంకటేశ్వర్, నలుమాసు వైకుంఠం, టీవీ సత్యం, ఇందారపు రామన్న, ఎల్లాగౌడ్, ఎస్ దినేశ్, జక్కు రవీందర్, చుక్క గంగారెడ్డి, గాజుల నాగరాజు, వేముల విక్రంరెడ్డి,ఉమామహేష్, పిలి శ్రీనివాస్, చుక్క రవి, బండారు లక్ష్మణ్ తదితరులున్నారు.


నినాదాలు చేస్తున్న అఖిలపక్ష నాయకులు

జోరు వాన


కోరుట్ల ముత్యాలవాడలోకి చేరిన నీరు

- కోరుట్లలో 14.6 సెంటీమీటర్ల వర్షం
- ఈ సీజన్లోనే అత్యధికం
- లోతట్టు కాలనీలు జలమయం

కోరుట్ల: ఈ సీజన్లో రికార్డుస్థాయిలో వర్షపాతం శనివారం తెల్లవారుజామున కోరుట్లలో నమోదయింది. అర్ధరాత్రి నుంచి సుమారు మూడు గంటల పాటు భారీ వర్షం కురవడంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కోరుట్ల వాగు పొంగింది. ఒక్కరోజులోనే 14.6 సెంటిమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు.

కాలనీలు జలయమం..

భారీ వర్షానికి కోరుట్ల శివారు ప్రాంతాల్లో ఉన్న ఆదర్శనగర్, ముత్యాలవాడ, ప్రకాశంరోడ్, ఆనంద్నగర్, బిలాల్పురా ఏరియాలు జలమయమయ్యాయి. వీధుల్లో మురికినీరు కలిసిన వర్షపు నీరు పెద్ద ఎత్తున చేరడంతో జనం వీధుల్లోకి రావడానికి తంటాలు పడ్డారు. మున్సిపల్ చైర్మన్ శీలం వేణు వర్షపు నీరు చేరిన పలు కాలనీలను సందర్శించి నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఆదర్శనగర్లో వర్షపు నీటితోపాటు చిన్నచిన్న చేపలు కొట్టుకువచ్చాయి.

నష్టం లేదు..

శనివారం కురిసిన భారీ వర్షంతో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదు. ఈదురుగాలులు లేకుండా కేవలం వర్షం మాత్రమే కురియడంతో పెద్దగా ఇబ్బందులు కలుగలేదు. పట్టణంలోని వినాయక మండపాల వద్ద ఉన్న టెంట్లు వర్షం ధాటికి కొన్ని చోట్ల కూలిపోయాయి. మున్సిపల్ రోడ్లు, విద్యుత్ స్థంబాలకు పెద్దగా నష్టం వాటిల్లలేదు. కోరుట్ల రెవెన్యూ మండలం పరిధిలోకి వచ్చే ధర్మారం గ్రామంలో ప్రాథమిక పాఠశాల గోడ కూలింది.

కథలాపూర్లో 29.4 మిల్లీమీటర్ల వర్షం..

కథలాపూర్(వేములవాడ): కథలాపూర్ మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు భారీ వర్షం కురిసింది. మండలంలో మొత్తం 29.4 మిల్లిమీటర్ల వర్షాపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

తెగిపోయిన తాత్కాలిక వంతెన

బీర్పూర్(జగిత్యాల): మండలంలోని కొల్వాయి, తాళ్లధర్మారం గ్రామాల మధ్య నిర్మించిన తాత్కాలిక వంతెన శనివారం తెగిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పైన ఉన్న అరగుండాల చెరువు నిండి మత్తడి పోయడంతో వరద ఉధృతికి తాత్కాలిక వంతెన కోసం వేసిన పైపులు కొట్టుకుపోయాయి. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. జగిత్యాల నుంచి నిర్మల్ జిల్లా కడెం, మంచిర్యాల జిల్లా జన్నారం వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు మండలంలోని తుంగూర్ నుంచి కండ్లపల్లి, కమ్మునూర్ గ్రామాల మీదుగా వెళ్తున్నాయి. తెగిపోయిన తాత్కాలిక వంతెనను ఆర్అండ్బీ డీఈ మహేందర్ పరిశీలించారు.

సారంగాపూర్ మండలంలో భారీ వర్షం

సారంగాపూర్(జగిత్యాల): మండలంలో శనివారం ఉదయం వరకు 45.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. భారీ వర్షం కురవడంతో మండలంలోని పలుకుంటలు, చెరువుల్లోకి నీరు వచ్చి చేరింది. మండలంలోని ఒర్రెలు, వాగుల్లో నీరు పారుతోంది. అర్పపల్లి గ్రామం శివారుల్లో మొక్కజొన్న చేలల్లో నీరు నిలిచింది.

తెగిన రోడ్డు

రాయికల్(జగిత్యాల): రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామంలోని గాంధీ తండా నుంచి తాట్లవాయికి వెళ్లే రోడ్డు శనివారం కురిసిన వర్షానికి తెలిగిపోయింది. దీంతో విద్యార్థులు, గ్రామస్తులు ఇబ్బంది పడ్డారు. ఒడ్డెలింగాపూర్ నుంచి తాట్లవాయికి వెళ్లే దారిలో ఉన్న రోడ్డ్యాం పైనుంచి నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.

మేడిపెల్లిలో 41.2 మిల్లీమీటర్ల వర్షం

మేడిపెల్లి(వేములవాడ): మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి చెరువులు, కుంటలకు జలకళ సంతరించుకున్నాయి. మేడిపెల్లి మండలంలో మొత్తం 41.2 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది. ఈ సీజన్లో ఇదే అత్యధిక వర్షాపాతంగా రెవెన్యూ అధికారులు తెలిపారు.

మెట్పల్లి డివిజన్లో..


కళానగర్లోని ఓ ఖాళీ స్థలంలో నిలిచిన నీరు

మెట్పల్లి(కోరుట్ల): మెట్పల్లి రెవెన్యూ డివిజన్లోని ఆరు మండలాల్లో శుక్రవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. సుమారు నాలుగు గంటల పాటు కురిసిన వర్షానికి మెట్పల్లి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మురికి కాలువలు పొంగి ప్రవహించడంతో వర్షపు నీరు రోడ్డుపైకి వచ్చి చేరింది. పలు చోట్ల ఖాళీ స్థలాలు కూడా నీటితో నిండిపోయాయి. మెట్పల్లి మండలంలో 6.50, కథలాపూర్లో 2.94, మేడిపల్లిలో 4.12, ఇబ్రహీంపట్నంలో 8.90, మల్లాపూర్లో 3.82 సెంటీమీటర్లు నమోదైనట్లు సబ్కలెక్టర్ కార్యాలయ ఏవో హన్మంత్రెడ్డి తెలిపారు.

కూలిన పాఠశాల ప్రహరీ


ధర్మారంలో భారీ వర్షానికి కూలిన ప్రభుత్వ పాఠశాల ప్రహరీ

మల్లాపూర్(కోరుట్ల): మల్లాపూర్ మండలం ధర్మారంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ప్రాథమికో పాఠశాల ప్రహరీ కూలింది. ఎంఈవో శ్రీనివాస్, ఉపసర్పంచ్ దోడ లింగారెడ్డి, నాయకుడు ఇప్ప రాజేందర్రెడ్డి సంఘటనస్థలికి వెళ్లి పరిశీలించారు. ప్రహరీ కూలిపోవడంతో రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు స్థానికులు ఎంఈవోకు వివరించారు. మల్లాపూర్ మండలవ్యాప్తంగా 38.20 మీల్లీమీటర్ల వర్ష పాతం నమోదైందని ఏఎస్వో నరేశ్ తెలిపారు.

ఇబ్రహీంపట్నంలో పొంగిపొర్లుతున్న వాగులు..


కొట్టుకుపోయిన యామాపూర్-వేములకుర్తి రోడ్డు

ఇబ్రహీంపట్నం(కోరుట్ల): మండలంలో గురువారం నుంచి శుక్రవారం వరకు కురిసిన భారీ వర్షంతో రోడ్యామ్లు పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మండలంలోని యామాపూర్–ఫకీర్కొండాపూర్ దారిలో రోడ్యామ్పై నుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. యమాపూర్ నుంచి వేములకుర్తి వెళ్లే దారిలో రోడ్యామ్ను హైలెవల్ వంతెనగా నిర్మిస్తుండగా పక్కనే వేసిన బైపాస్ రోడ్డు నీటి ప్రవహానికి కొట్టుకుపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రెవెన్యూ అధికారులు తాత్కలిక మరమ్మతు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించారు.


వర్షంతో తెగిన రోడ్డు


అర్పపల్లి శివారులో మొక్కజొన్న చేనులో నీరు


కల్వకోట ఊరచెరువుకు జలకళ

ఈ-బీసీలకు 'కల్యాణలక్ష్మి' వర్తింపజేయాలి

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

సారంగాపూర్/రాయికల్: ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు(ఈబీసీలు) ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం వర్తింపజేయడంపై జీవో విడుదల చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కోరారు. సారంగాపూర్, రాయికల్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు భారం కాకుడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వాలు చేపట్టిన సంక్షేమ పథకాలను కొనసాగించాలని కోరారు. బంగారు తల్లి పథకం, బాలికాసంరక్షణ యోజన వంటి కార్యక్రమాలను పక్కన పెట్టడం సరికాదన్నారు. కల్యాణలక్ష్మి పథకం మొదలు ఎస్సీ, ఎస్టీలకు, ఆతర్వాత బీసీలకు అమలు చేశారని గుర్తుచేశారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రతీ కుటుంబానికి వర్తింపజేయాలని ముఖ్యమంత్రిని శాసనసభలో కోరినట్లు చెప్పారు. సీఎం హామీ ఇచ్చినా ఇంతవరకు జీవో జారీచేయలేదనితెలిపారు. భూపతిపూర్ గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న వైకుంఠదామానికి, సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంపీపీలు కొల్మల శారద, పడాల పూర్ణిమ, తహసీల్దార్లు వసంత, చంద్రప్రకాశ్, ఇన్‌చార్జి ఎంపీడీవో వేణుమాధవ్, జెడ్పీటీసీ గోపి మాధవి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయశ్రీ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ సజావుగా చేపట్టాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్



మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

జగిత్యాల: ప్రభుత్వం ద్వారా చేపట్టే బతుకమ్మ చీరల పంపిణీ అర్హులందరికీ అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని కలెక్టర్లతో బతుకమ్మ చీరలపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే వారం నుంచి జిల్లాలకు సరఫరా మొదలై సెప్టెంబర్ 15వరకు అన్ని జిల్లాలకు స్టాక్ చేరుతుందన్నారు. జిల్లాస్థాయిలో నిల్వలకు గోదాంలు గుర్తించాలని, రవాణా కార్యాచరణ చేపట్టాలన్నారు. సెప్టెంబర్ 18, 19, 20 తేదీల్లో తెల్లరేషన్‌కార్డులు కలిగి 18 ఏళ్లు నిండిన మహిళలకు పంపిణీ చేయాలన్నారు. ఆరోజు అందుబాటులో లేని లబ్ధిదారులకు భర్త, తల్లులకు చీరలు అందజేయాలని సూచించారు. బతుకమ్మ మతపరమైన పండగ కాదని, ఇది సామాజిక పండగ అని, కులమతాలకతీతంగా చూడాలన్నారు. హరిత హారం కార్యక్రమం లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని సూచించారు. జియో ట్యాగింగ్ చేపట్టాలన్నారు. కలెక్టర్ శరత్ మాట్లాడుతూ బతుకమ్మ చీరల పంపిణీకి జిల్లాస్థాయి కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలో సమాచార లోపం ఉందన్నారు. తహసీల్దార్లు బాధ్యతగా గ్రామపంచాయతీ వార్డుల వారీగా అర్హులైన జాబితా రూపొందించాలని సూచించారు. నియోజకవర్గస్థాయిలో ప్రత్యేకాధికారులు పర్యవేక్షణ చేస్తారన్నారు. జిల్లాలో హరిత హారం లక్ష్యం చేరుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇన్‌చార్జి జేసీ ముషారఫ్ ఫారూఖీ, డీఆర్డీఏ పీడీ అరుణశ్రీ, ఆర్డీవో నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి రాజన్న పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలి

మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయాలని, అనుకున్న సమయానికి పూర్తిచేయాలని కలెక్టర్ శరత్ అన్నారు. మిషన్ భగీరథపనుల పురోగతిపై కలెక్టరేట్‌లో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓహెచ్‌ఎస్‌ఆర్, ఇంట్రా విలేజ్ పైప్‌లైన్ పనులు చాలా మందకొడిగా సాగుతున్నాయన్నారు. పూర్తిస్థాయిలో పనులు చేపట్టాలని కోరారు. రెండు సంవత్సరాలుగా పనులపురోగతిలేదని, అధికారులు పూర్తిస్థాయిలో పనుల్లో నిమగ్నం కావాలని ఆదేశించారు.

దళిత సంఘాల రాస్తారోకో..

- శ్రీకాంత్ మృతికి కారణమైన ఈఈని సస్పెండ్ చేయాలి
- కులవివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



ఆందోళన చేస్తున్న అఖిలపక్షం నాయకులు

వెల్గటూరు(ధర్మపురి): యువ ఇంజినీర్ దేవీ శ్రీకాంత్ మృతికి కారణమైన వారిని శిక్షించాలని కోరుతూ తెలంగాణ అంబేద్కర్ సంఘం, అఖిలపక్షం ఆధ్వర్యంలో వెల్గటూర్‌లోని రాష్ట్రరహదారిపై శనివారం ఆందోళనకు దిగారు. శ్రీకాంత్‌ను వేధించిన ఈఈ రఘువీరారెడ్డిని ఉద్యోగం నుంచి తప్పించి అట్రాసిటీ కేసు నమోదుచేయాలని డిమాండ్‌చేశారు. ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుని ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. ఘటన జరిగి నాలుగు రోజులవుతున్నా ఈఈని అరెస్ట్ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం తహసీల్దార్, పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు.

శ్రీకాంత్ కుటుంబానికి న్యాయం చేయాలని, వేధింపులకు పాల్పడిన ఈఈని సస్పెండ్ చేయాలని కుల వివక్ష పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ కాయితి శంకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబాన్ని టీఎంఏఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పగడాల లక్ష్మయ్య, జనంకోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు లింగంపల్లి చందు పరామర్శించారు. వివిధ సంఘాల నాయకులు బొల్లం మల్లేశ్, కుక్క చంద్రమౌళి, సీహెచ్. బుచ్చిలింగం, జున్ను శ్రీనివాస్, మంథని లక్ష్మణ్, జూపాకకుమార్, లకుమల్ల నారాయణ, మహేశ్ చుంచు మల్లేశ్, ఎం.బాబు, గంధం కిరణ్, టి.నాగరాజు, బాపు, మేడి అంజయ్య, రామిల్ల లక్ష్మణ్, చొప్పదండి సతీశ్, కె.రవి, ఎం సతీశ్, మహేశ్ పాల్గొన్నారు.

నాన్నకు రూ.10వేల విరాళం



విరాళం అందిస్తున్న ఆదిమల్లయ్య

కోరుట్ల: స్వైన్‌ఫ్లూతో అనారోగ్యం పాలైన కోరుట్ల వాసి ఎక్కల్‌దేవి ప్రకాశ్ కుటుంబానికి పోతని ఆదిమల్లయ్య, శ్రీనివాస బుక్‌సెల్లర్ గంగాధర్‌తలా రూ.5వేలు విరాళం శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో రాపెల్లి నరేశ్, తాటిపాముల శ్రీనివాస్, పోతని గణేష్, రామకృష్ణ, గంగలు రాంగోపాల్ పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే పూజించాలి

ఎస్పీ అనంతశర్మ



మట్టి విగ్రహాలు అందజేస్తున్న ఎస్పీ

జగిత్యాల: అందరూ మట్టి వినాయకులనే పూజించాలని, దీంతో పర్యావరణానికి హాని కలుగదని ఎస్పీ అనంతశర్మ అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని అభయాంజనేయస్వామి శుక్రవారం మట్టి గణపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయకులతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ మట్టి గణపతులను పూజిస్తేనే ఫలితాలుంటాయన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఆలయ కమిటీ చైర్మన్ బట్టు సుధాకర్, కౌన్సిలర్ వీరబత్తిని పద్మ, శ్రీనివాస్, గుడికందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పవనతనయా.. పాహిమాం.. పాహిమాం







కొండగట్టు(చొప్పదండి): కొండగట్టులో శనివారం స్వల్పంగా రద్దీ పెరిగింది. భక్తులు ఉదయాన్నే అంజన్న సేవలో పాల్గొన్నారు. స్వామివారికి శనివారం వేకువజామునే అలంకారంతోపాటు అభిషేకాలు, ఆకు పూజలు ఆలయ ఉప ప్రధాన అర్చకులు చిరంజీవస్వామి, అర్చకులు అఖిల్, మారుతి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామివారిని నిలువెత్తు చందనంతో అలకరించి దర్శనం కల్పించారు. అనంతరం తీర్థ భక్తులకు ప్రసాదాలు అందించారు.





పెగడపల్లి: మండలంలోని బతికపల్లి బస్టాండ్ వద్ద చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. చెత్తను తొలగించేందుకు గ్రామ పంచాయతీ సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పేరుపోయిన చెత్తను తొలగించి ప్రయాణికుల అవస్థలు తొలగించాలి. **-పెంట నరేందర్, బతికపల్లి**

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346643

లోలెవల్ టు హైలెవల్

- రూ. 20కోట్లతో వంతెనల నిర్మాణం
- తీరనున్న ప్రజల సమస్యలు

ధర్మపురి: నియోజకవర్గంలో నూతనంగా నిర్మిస్తున్న వంతెన పనులు పూర్తి దశకు చేరాయి. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తీరనున్నాయి. వర్షాకాలంలో లోలెవల్ వంతెనలతో తరుచు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, పాదచారులకు సమస్యలు తీరనున్నాయి. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవ తీసుకుని వంతెన పనులు చేపడుతున్నారు. నియోజకవర్గంలోని ధర్మపురి, గొల్లపల్లి, పెగడపల్లి మండలాల్లో వంతెన నిర్మాణాల పనులు ఊపందుకొన్నాయి.

ధర్మపురిలోని తెనుగువాడ వద్ద నున్న లోలెవల్ వంతెన ప్రతి వర్షాకాలంలో మునిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. దీనిని హైలెవల్ వంతెనగా మార్చడానికి ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ రూ.2.31 కోట్లు మంజూరు చేయించారు. వంతెన నిర్మాణం పూర్తయితే ధమ్మన్నపేట, రాజారం, జైనా, దొంతాపూర్ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తప్పనున్నాయి. పాత వంతెనను తొలగించి హైలెవల్‌గా మార్చడానికి యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగుతున్నాయి. తెనుగువాడ నుంచి నక్కలపేట వెళ్లే కల్వర్టును గతంలో 2.05 కోట్లు మంజూరు చేయించి హైలెవల్ తో వంతెనగా మార్చారు. ధర్మపురి మండలంలోని రాజారం, దొంతాపూర్ గ్రామాల వద్ద నున్న లోలెవల్ వంతెనలను హైలెవల్‌గా మార్చాల్సి ఉంది. గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు వద్ద రూ.3 కోట్లతో, శేకల్ల వద్ద రూ.3.75 కోట్లతో వంతెన పనులు కొనసాగుతున్నాయి. దీంతో రాపల్లె గొల్లపల్లి మండవాసులకు ఎంతో సౌకర్యంగా మారనుంది. పెగడపల్లి మండలంలోని ధీకొండ నుంచి ల్యాగలమర్రి రహదారిలోని వంతెనకు రూ.3 కోట్లు మంజూరు చేయించి పనులు చేపడుతున్నారు.



ధర్మపురిలోని తెనుగువాడలో పూర్తి దశకు చేరిన వంతెన

చీఫ్‌విప్ చొరవతోనే నిధులు



ఏళ్ల నుంచి పురాతన వంతెనలతో ఇబ్బంది పడ్డాం. చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ చొరవతో నిధులు మంజూరయ్యాయి. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఏర్పాటు చేస్తున్న ఈవంతెనలతో ప్రజల కష్టాలు తీరనున్నాయి. **-భరతపు గుండయ్య, ధర్మపురి**

న్యూస్ బాక్స్

రేపు మంత్రి హరీశ్‌రావు రాక

పెగడపల్లి: మండలంలో సోమవారం భారీ నీటిపారుదల, మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు పర్యటించనున్నారు. మండల కేంద్రంలో రూ. 50 లక్షలతో నూతనంగా నిర్మించిన సహకార బ్యాంకు భవనం, రూ. 1.50కోట్లతో వ్యవసాయ మార్కెట్‌లో నిర్మించిన గోడౌన్, రూ. 18కోట్లతో మండల కేంద్రం నుంచి గోపాల్‌రావుపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం సహకార సంఘం కార్యాలయం ఆవరణలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో సమావేశం జరుగనుంది. టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు ఓరుగంటి రమణారావు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

పీఆర్ ఈఈ దిష్టిబొమ్మ దహనం

ధర్మపురి: దేవి శ్రీకాంత్ మృతిని నిరసిస్తూ అందుకు బాధ్యులైన పీఆర్ ఈఈ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. మండల కేంద్రంలో శనివారం మాలమహానాడు మండలశాఖ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. వెల్గటూర్ మండలంలోని ఎండపెల్లి గ్రామానికి చెందిన దేవి శ్రీకాంత్ ఈనెల 24న ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. పంచాయతీరాజ్ ఈఈ రఘువీరారెడ్డి వేధింపులతో శ్రీకాంత్ మృతి చెందాడని ఆరోపించారు. ఈఈపై చర్యలు తీసుకుని మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ నవీన్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. మండల అధ్యక్షుడు పులి చంద్రయ్య, వేముల లింగన్న, మామిడి లింగన్న, అనంతుల నర్సయ్య, కడారి గంగాధర్, కార్తీక్, రాజన్న పాల్గొన్నారు.

రాయితీ గొర్రెలు పంపిణీ

గొల్లపల్లి: మండలంలోని రాఘవపట్నం, గోవింద్‌పల్లి గ్రామాల్లో ప్రభుత్వం రాయితీపై మంజూరు చేసిన గొర్రెలను వైద్యాధికారి ప్రియాంక పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రాయితీ గొర్రెలను పంపిణీ చేశాక ఎవరైన విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మంచిగా పెంచుకుని లాభాలు పొందాలన్నారు. రాఘవపట్నంలో 13, గోవింద్‌పల్లిలో 18 యూనిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాఘం శంకరయ్య, కేతమ్మ పాల్గొన్నారు.

ఎల్లంపల్లిలో ధర్మపురి వాటా ఎంత

- బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నం అంజయ్య

వెల్గటూరు: ఎల్లంపల్లి ప్రాజెక్టులో ధర్మపురి వాటా ఎంతనో తేల్చి చెప్పాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నం అంజయ్య డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తపేటలో శనివారం ఏర్పాటు చేసిన బీజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ధర్మపురి వాటాను చెప్పకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ప్రాజెక్టును ముట్టడిస్తామన్నారు. పార్టీని బూత్‌లెవల్ నుంచి బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. బీజేపై రాష్ట్ర కార్యదర్శి మారం జలందర్‌రెడ్డి, ఈర్తి మధూకర్, కొమ్ముర్రాంబాబు, తాడ్వాయి శ్రీనివాస్‌రెడ్డి, బైకని రవీందర్, తిరుమల్, గుంతసంతోష్, తిరుపతి, బండారి గంగాధర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కన్నం అంజయ్య

కొనసాగుతున్న రెవెన్యూ రికార్డుల సవరణ

గొల్లపల్లి: మండలంలోని గోవింద్‌పల్లి, భీంరాజ్‌పల్లి, రాఘవపట్నం చిల్వాకోడూర్, అబ్బాపూర్, బొంకూర్ లొత్తునూర్, వెన్గుమట్ల గ్రామాల్లో అధికారులు రెవెన్యూ రికార్డుల సవరణ నిర్వహించారు. రైతుల పట్టాదారు పాసు పుస్తకంలో తప్పులు ఉన్నవి రికార్డులో ఉన్నవి సవరించారు. తహసీల్దార్ సుమాచౌదరి, సర్పంచ్ కేతమ్మ, ఎల్లవ్వ, రాఘం శంకరయ్య, మల్లవ్వ, సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

పెగడపల్లి: మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన బాదినేని శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును శనివారం ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అందజేశారు. వైద్య ఖర్చుల కోసం శ్రీనివాస్ దరఖాస్తు చేసుకోగా ఈ ఆర్థిక సాయం మంజూరైనట్లు ఆయన తెలిపారు. సంచర్ల సహకార సంఘం చైర్మన్ అమిరిశెట్టి మల్లేశం, సాగి శ్రీనివాస్‌రావు, బాదినేని మల్లయ్య పాల్గొన్నారు.



లోకల్ వాయిస్

బస్ సౌకర్యం కల్పించాలి



పెగడపల్లి: మా గ్రామం నుంచి మండల కేంద్రంతో పాటు జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలి. బస్ సౌకర్యం లేక జగిత్యాలకు వెళ్లాలంటే గంగాధర మండలానికి వెళ్లి బస్సెక్కాల్సి వస్తోంది. **-బొమ్మగోని రాకేశ్‌గౌడ్, అయితిపల్లి**

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



పెగడపల్లి: పెగడపల్లి బస్టాండ్ నుంచి జెడ్పీ పాఠశాలకు వెళ్లే రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. వాహనాలు వేగంగా వెళ్తుండటంతో విద్యార్థులు, చిన్నారులు ప్రమాదబారిన పడుతున్నారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలి. **-రాచకొండ మల్లేశం**



లై: శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00

ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00

దర్శకుడు: నటరాజ్(జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

జబ్‌హరీ..మెట్‌సెజల్:
దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30

రాష్ట్రంలో దళిత వ్యతిరేక పాలన

- జెడ్పీ మాజీ చైర్మన్ 'అడ్లూరి'

వెల్గటూరు: రాష్ట్రంలో దళిత వ్యతిరేక పాలన సాగుతోందని కరీంనగర్ జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆరోపించారు. మండలంలోని ఎండపల్లి గ్రామానికి చెందిన యువ ఇంజినీర్ ఉన్నతాధికారుల వేధింపులతో ఆత్మహత్య చేసుకోగా, బాధిత కుటుంబాన్ని ఆయన శనివారం పరామర్శించారు. అనంతరం వెల్గటూరులో మాట్లాడారు. శ్రీకాంత్ మృతికి కారణమైన ఈఈని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ చుక్క శంకర్‌రావు, సర్పంచ్ కోటయ్య, మురళి, మొగిలి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాయకుల పరామర్శ

ఇంజినీర్ దేవి శ్రీకాంత్ కుటుంబాన్ని రెండు రోజులుగా నాయకులు పరామర్శిస్తున్నారు. టీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు ఈఎన్‌సీ సత్యనారాయణరెడ్డి, తాల్క అంజయ్య, బాల చందర్, స్వామి, శంకరయ్య, ఇంజినీరింగ్ అధికారులు పరామర్శించారు. దళిత సంఘాల నాయకులు నారాయణ, బొల్లం మల్లేశ్, కొప్పుల సురేష్, బాబు, మేడి అంజయ్య, పరామర్శించారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ధర్మపురి: మండలంలోని తిమ్మాపూర్ యూపీఎస్ పాఠశాలలో శనివారం గ్రామానికి చెందిన మిత్రసేన యూత్ అధ్యక్షుడు దేవి అంజి ఆధ్వర్యంలో వందమంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ కస్తూరి రాధ వేణుగోపాల్ ఆధ్వర్యంలో 50 ప్లేట్లను అందజేశారు. సర్పంచ్ మామిడాల శంకరయ్య, హెచ్ఎం కస్తూరి వేణుగోపాల్ పాల్గొన్నారు.



ఘనంగా ఫ్రెషర్స్ డే

పెగడపల్లి: స్థానిక ఆదర్శ పాఠశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలని సూచించారు.

కొలువుదీరిన గణనాథుడు



వెల్గటూరు: పూజలో పాల్గొన్న ఎంపీపీ శ్రీనివాసరావు



గొల్లపల్లి: ఆత్మకూర్‌లో..

ధర్మపురి: వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా జరిపారు. ధర్మపురితో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో చవితి వేడుకలను జరుపుకున్నారు. వివిధ ప్రదేశాల నుంచి కొనుగోలు చేసిన విగ్రహాలను మేళతాళాల మధ్య మండపాలకు చేర్చారు.

వెల్గటూరు: వినాయక చవితిని పురస్కరించుకుని వాడవాడలా వినాయక ప్రతిమలను భక్తులు ప్రతిష్ఠించారు. కొండాపూర్‌లో తనుగుల ప్రశాంత్, శ్రీకాంత్ తయారు చేసిన మట్టి గణపతి వద్ద ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని 23 మంది దళితులకు డప్పులు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ ముల్కల్ల గంగారాం, సర్పంచ్ సుగుణబాయి, రాజిరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి, లచ్చయ్య పాల్గొన్నారు.

పెగడపల్లి: మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో భక్తిశ్రద్ధలతో గణనాథుణ్ని ప్రజలు ప్రతిష్ఠించారు. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద సర్పంచ్ రాజు, వైస్ ఎంపీపీ కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

గొల్లపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు భక్తులు ఘనంగా జరుపుకున్నారు. యువకులు, పెద్దలు, చిన్నారులు జగిత్యాల, గొల్లపల్లి పట్టణాలనుంచి వినాయక ప్రతిమలు గ్రామాలకు తీసుకువచ్చారు.



ధర్మపురి: విగ్రహాన్ని తీసుకెళ్తున్న భక్తులు

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

గొల్లపల్లి: స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వ అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన కటారి చంద్రశేఖర్‌రావుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం బంగారు తెలంగాణ కోసం అహర్నిశలు పాటుపడుతుందని ప్రతి ఒక్కరు ఆ దిశగా పనిచేయాలన్నారు. సమావేశంలో పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. వెన్గుమట్ల గ్రామానికి ఏఈవో లేడని,



మాట్లాడుతున్న కటారి చంద్రశేఖర్‌రావు

క్లస్టర్‌లో తమ గ్రామాన్ని ఎందుకు చేర్చలేదని ఏవో కరుణలతను సర్పంచ్ సురిగినేని కమలాకర్‌రావు ప్రశ్నించారు. ఎంపీడీవో నర్సయ్య, తహసీల్దార్ సుమాచౌదరి, ఏపీడీఎస్ సూపర్‌వైజర్ మణెమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ మాలోత్ బాసునాయక్, వైస్ ఎంపీపీ ఎల్లాల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

కొత్తపేటలో విజయబ్యాంక్ ప్రారంభం

వెల్గటూరు: మండలంలోని కొత్తపేటలో ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ విజయబ్యాంక్ శాఖను శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఏర్పాటుతో కొత్తపేటతో పాటు చుట్టూ పక్కల గ్రామాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కర్నాటకలో గ్రామీణ బ్యాంకుగా ప్రారంభమైన విజయబ్యాంక్ అనతి కాలంలోనే తన సేవలతో నేషనల్ బ్యాంక్‌గా మారిందన్నారు. ఎంపీపీ శ్రీనివాసరావు లాకర్‌ను ప్రారంభించారు. అనంతరం మండలంలోని 17 కుటుంబాలకు కల్యాణ లక్ష్మి చెక్కులను చీఫ్‌విప్ ఈశ్వర్ పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ ముల్కల్ల గంగారాం, సర్పంచ్ రాజేశం, ఎంపీటీసీ కోడి గంగయ్య, సర్పంచులు గాజులసతీశ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

గొల్లపల్లి: సీపీఎస్ రద్దు చేయాలని సెప్టెంబర్ 1న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులందరూ సామూహిక సెలవు పెట్టాలని కోరుతు టీఎస్‌పీఎస్ సంఘం ఆధ్వర్యంలో వెల్గటూర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద సామూహిక సెలవు పోస్టర్ ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు జోగం శ్రీనివాస్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో వినతిపత్రం అందజేశారు. జిల్లా ప్రచార కార్యదర్శి బి.ఆంజనేయులు, కోశాధికారి గొల్లపల్లి మహేశ్‌గౌడ్, లక్ష్మీనారాయణ, శ్రీమాన్ పాల్గొన్నారు.

వెల్గటూరు: మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయం, జెడ్పీ హైస్కూల్లో సీపీఎస్ రద్దు కోసం చేపట్టిన దీక్ష వాల్‌పోస్టర్‌ను టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. జిల్లా ప్రచార కార్యదర్శి ఆంజనేయులుగౌడ్, కోశాధికారి గొల్లపల్లి మహేశ్‌గౌడ్, హెచ్ఎం భత్తుల భూమయ్య, లక్ష్మీనారాయణ, శ్రీమాన్ పాల్గొన్నారు.

వృద్ధురాలు మృతి

వెల్గటూరు: మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన భూపతి కొంరమ్మ (90) శుక్రవారం గ్రామశివారులోని వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు. కొంత కాలంగా ఈమె అనారోగ్యంతో బాధపడుతుంది. వృద్ధాప్యంలో అనారోగ్యం మరింత తీవ్రం కాగా జీవితంపై విరక్తి చెంది వ్యవసాయ బావిలో పడి చనిపోయిందని పోలీసులు తెలిపారు.

ఇంటర్వ్యూ

సునీత
అంశం : కస్తూర్బా విద్యాలయం
ప్రత్యేకాధికారి



పెగడపల్లి:

ప్రశ్న: పాఠశాల మధ్యాహ్న భోజనంలో మెనూ పాటిస్తున్నారా? పర్యవేక్షణ ఎలా ఉంది?

జవాబు: మెనూ ప్రకారం బాలికలకు భోజనం అందిస్తున్నాం. మెనూ పాటించక పోతే చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరిస్తున్నాం.

ప్రశ్న: విద్యాలయంలో ఎంత మంది బాలికలు ఉన్నారు? సౌకర్యాలున్నాయా?

జవాబు: 145 మంది బాలికలు ఉన్నారు. వీరికి అన్ని రకాల వసతులు ఉన్నాయి.

ప్రశ్న: మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఏమైనా బకాయిలు ఉన్నాయా?

జవాబు: జూలై నెలకు సంబంధించిన బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. అవి కూడా త్వరలో అందుతాయి.

ప్రశ్న: డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారా?

జవాబు: డిజిటల్ పద్ధతిలో బోధన సాగిస్తున్నం. విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారు.

ప్రశ్న: విద్యాలయంలో గత సంవత్సరం పది ఫలితాలు ఎలా ఉన్నాయి?

జవాబు: గతేడాది ఏడాది వంద శాతం ఫలితాలు సాధించాం. ఈ సంవత్సరం కూడా వందశాతం ఫలితాలు వచ్చేలా ఇప్పటి నుంచే ప్రయత్నిస్తున్నాం.

సీసీ రోడ్డు నిర్మించాలి



కోరుట్ల పట్టణంలోని 23వ వార్డులోని మట్టి రోడ్డు వర్షం పడితే నీరు నిలిచి బురదగా మారుతోంది. భారీవర్షాలు కురిస్తే ఇళ్లలోకి నీరు చేరుతోంది. దీంతో వాహనదారుకు, పాదాచారులకు ఇబ్బందిగా మారింది. వర్షపు నీరు, బురదతో వాహనాలు పాడవుతున్నాయి. మున్సిపల్ అధికారులు స్పందించాలి.

ముజామిల్, కోరుట్ల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440061630, 9848499500

శిలాఫలకానికి పన్నెండేళ్లు..!

- నిధులు లేక ముందుకు సాగని షాదీఖానా నిర్మాణం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు

మెట్‌పల్లి : ఒకటికాదు..రెండు కాదు..పట్టణంలో షాదీఖానాకు స్థలం కేటాయించి పుష్కరకాలం గడుస్తోంది. అయినప్పటికీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం ప్రదర్శిస్తుండడంతో నిర్మాణానికి మోక్షం కలగడం లేదు. 2005 ఏప్రిల్ 17న అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి నగరబాటలో భాగంగా మెట్‌పల్లిలో పర్యటించారు. ఆ సమయంలో నాటి ఎమ్మెల్యే కొమొరెడ్డి రామ్‌లుతో కలిసి స్థానిక మైనార్టీ నాయకులు షాదీఖానాకు స్థలం, నిధులు మంజూరు చేయాలని వైఎస్సార్‌ను కోరారు. దీనికి ఆయన వెంటనే మైనార్టీ సంక్షేమశాఖ నుంచి రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు. కాగా షాదీఖానాకు ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయడంలో స్థానిక అధికారులు జాప్యం చేశారు. దీంతో కేటాయించిన నిధులు



నిర్మాణంకోసం వేసిన శిలాఫలకం

వెనక్కి వెళ్లాయి. ఆ తర్వాత 2006 ఏప్రిల్‌లో శివారులోని బీడీ కాలనీలో 20 గుంటల స్థలాన్ని షాదీఖానాకు తహసీల్ అధికారులు కేటాయించారు. అదేనెలలో ఎమ్మెల్యే కొమొరెడ్డి రామ్‌లు నిర్మాణ పనులకు భూమిపూజ కూడా చేశారు. కాని అప్పటి నుంచి తిరిగి నిధులు మాత్రం కేటాయించకపోవడంతో పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు. నిధులకోసం మైనార్టీ నేతలు అధికారులు, ప్రజాప్రతినిధులను పలు మార్లు కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపకపోవడంతోనే నిధుల మంజూరులో జాప్యం జరుగుతుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మంజూరు చేయాలి



స్థలం కేటాయించి ఏళ్లు గడుస్తున్నప్పటికీ అధికారులు నిధుల మంజూరులో జాప్యం చేయడం సరికాదు. షాదీఖానా నిర్మాణం జరిగితే మైనార్టీ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుంది. అవసరమైన నిధులను కేటాయించి నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేయించాలి.

- అమ్జద్, మర్కజీ ఇంతేజామి కమిటీ అధ్యక్షుడు

న్యూస్ బాక్స్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

కోరుట్లరూరల్: మండలంలోని పైడిమడుగు, మోహన్‌రావుపేట గ్రామాల్లో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పైడిమడుగు గ్రామంలో డి.రాజేశం రూ. 27వేలు, మోహన్‌రావుపేటలో ఆర్.రాజేశం రూ.28వేలు, బి.గంగు రూ.24వేల చెక్కులను ఆయన అందజేశారు.

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

మెట్‌పల్లి : ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని రెవెన్యూ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, అధ్యక్షుడు వకీల్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి వచ్చే నెల1న రెవెన్యూ కార్యాలయాల ఎదుట ఉద్యోగులు నిరసన చేపట్టాలని వారు సూచించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌కు సన్మానం

మెట్‌పల్లి : కోరుట్ల పట్టణంలోని ప్రసిద్ధ వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా ఎన్నికైన ఎలుగురి కిరణ్‌ను శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డు కార్యాలయంలో చైర్మన్ బాల్క సురేష్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పూదరి శ్యాం, డైరెక్టర్ తాటికొండ వినోద్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలి

- వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి

కథలాపూర్(వేములవాడ): కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి సూచించారు. శనివారం కథలాపూర్ మండలంలోని దుంపెటలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచే పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. 70 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ బొలుమల్ల గంగాధర్, నాయకులు ఎండీ అజీమ్, పంజాల రాములు, గాండ్ల స్వామి, ప్రవీణ్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలకు గోడౌన్ పరిశీలన

కోరుట్లరూరల్: బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరల పంపిణీలో భాగంగా చీరలు నిల్వ చేయడానికి శనివారం తహసీల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో స్టేట్ వేర్‌హౌజ్ గోడౌన్‌ను పరిశీలించారు. నిన్న కురిసిన భారీ వర్షానికి ఏమైనా లీకులు ఉండి, వర్షపు నీరు లోనికి వస్తే మరమ్మతు చేయిస్తామన్నారు. మెట్‌పల్లి డివిజన్‌లోని ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడానికి దాదాపు 1లక్షా 10వేల చీరలు వస్తాయని తెలిపారు. ఆయన వెంట మండల స్పెషల్ ఆఫీసర్ సుందర వరదరాజన్, ఏఈ, ఆర్ఐలు ఉన్నారు.



గోడౌన్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్, స్పెషల్ ఆఫీసర్

పెన్షన్ విద్రోహ దినం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మల్లాపూర్ : సీపీఎస్ రద్దు చేయాలని సెప్టెంబర్1న చేపట్టే 'పెన్షన్ విద్రోహదినం' వాల్ పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి జిల్లా నాయకుడు పబ్బ అనిల్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 5లక్షల మంది ఉపాధ్యాయులు సీపీఎస్ పెన్షన్ విధానంతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. సంఘాల నాయకులు ఎగ్యారపు తిరుపతి, తిరుకోవెల శ్యాంసుందర్, బోలుమల్ల మురళి, తోకల గోవర్ధన్, శంకరయ్య, సత్యనారాయణ, రమేష్, ప్రేమ్, గంగాధర్, గౌతమి, మమత తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

శాంతియూత్‌కు రూ. 5వేల విరాళం

కోరుట్లటౌన్: శాంతియూత్ ఆధ్వర్యంలో ఫంక్షన్‌లలో మిగిలిన అన్నం కూరలను సేకరించి, అవసరమైన పేద వారికి చేరవేస్తూ ఉచిత సేవలు అందిస్తున్నారు. కథలాపూర్ మండలం చింతకుంటకు చెందిన శ్రీరాముల జలంధర్ గల్ఫ్ దేశం సౌదీ నుంచి శాంతి యూత్ వారికి తమ కుమారుడైన శ్రీరాముల శ్రేయంత్ పుట్టినరోజు సందర్భంగా రూ.5 వేలు అందించారు. స్వర్ణకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు కనపర్తి సత్యనారాయణ, 143 జిల్లా ప్రెస్ అధ్యక్షుడు శికారి రామకృష్ణ, కోరుట్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శేఖర్, యూత్ అధ్యక్ష కార్యదర్శి మోటూరి సంతోష్, రేగుల శ్రీకాంత్, కార్యదర్శి మణిదీప్, నవీన్ మహేందర్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

దోమల నివారణపై దృష్టి సారించాలి



ఇటీవల కురుస్తున్న వర్షాలతో దోమల బెడద ఎక్కువైంది. ప్రతీరోజు ఫాగింగ్ చేపట్టి నియంత్రించాలి. అలాగే ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలు వర్షపు నీరు, చెత్తతో నిండిపోయి దుర్వాసనకు నిలయంగా మారుతున్నాయి. అధికారులు వీటిపై దృష్టి సారించాలి.

- గాజెంగి సురేష్, మెట్‌పల్లి

వీధి దీపాలు ఏర్పాటు చేయాలి



పట్టణంలోని గాజులపేట నుంచి రేగుంటకు వెళ్లే రహదారిపై వీధి దీపాలు లేవు. రాత్రిపూట వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు ఎక్కడ ఉన్నాయో అర్థం కావడం లేదు. దారి సరిగా కనిపించడం లేదు. అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలి.

- బాల్క మోహన్, మెట్‌పల్లి





తెలుగు

జయ జానకి నాయకా:
లక్ష్మీ (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;

నేనే రాజు నేనే మంత్రి :
కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;

అర్జున్‌రెడ్డి: సాయికృష్ణ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

లై: లక్ష్మీ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

కొలువుదీరిన గణనాథులు



కోరుట్లటౌన్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



మెట్‌పల్లి :వాసవీ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కోరుట్లటౌన్: నవరాత్రి వేడుకలు వినాయకులు మంటపాల్లో కొలువుదీరారు. పట్టణంలో అన్ని కుల, యువజన సంఘాలు, కోరుట్ల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆయా మంటపాల్లో గణపతులను ప్రతిష్ఠించారు. టీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకంట్ల విద్యాసాగర్‌రావు మట్టి గణపతికి పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ శీలం వేణు , మార్కెట్ చైర్మన్ సింగిరెడ్డి నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ అన్నం అనీల్, డాక్టర్ అనూప్‌రావు, డాక్టర్ స్వేతి అనూప్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి : పట్టణంలో 24వార్డుల్లో వందకుపైగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దంపతులు ఖాదీ ప్రతిష్టాన్‌లోని మండపంలో పూజలు చేశా రు. వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శనివారం వినాయకుడికి క్షీరాభిషేకంతోపాటు సువర్ణ పుష్పార్చన, మంగళహరతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరిపారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దొంతుల రాజ్‌కుమార్ పాల్గొన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద శుక్రవారం విత్తనాలతో కూడిన 1500 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ గుంటుక ప్రకాశ్ , పట్టణాధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్, గాజెంగి రాజమల్లయ్య, వడ్డెపల్లి శ్రీనివాస్, వాసాల వెంకటేశ్వర్లు, పోలీస్ శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు. వెల్లుల్ల గ్రామంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ అందించిన మట్టి విగ్రహాలను టీఆర్‌ఎస్ నాయకులు భక్తులకు పంపిణీ చేశారు. సర్పంచ్ సంటి సునీత, మాజీ ఎంపీపీ తొగిటి అంజయ్య, నాయకులు మారు సాయిరెడ్డి, సంటి సురేష్ ఉన్నారు.

ఇబ్రహీంపట్నం : మండలంలోని అన్నిగ్రామాల్లో యువకులు, సంఘాల నాయకులు వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. కథలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకులను ప్రతిష్టించారు.

మల్లాపూర్ : మండల కేంద్రంతోపాటు అన్నిగ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.



మల్లాపూర్ : మల్లాపూర్ ఆల్ ఫ్రెండ్స్‌యూత్ గణేశ్ మండపంలో పూజలు



కథలాపూర్ :చింతకుంటలో పూజలు చేస్తున్న యువకులు



ఇబ్రహీంపట్నం : వేములకుర్తిలో ఆకట్టుకుంటున్న మట్టి వినాయకుడు

Zone Guide

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఇబ్రహీంపట్నం : మండలకేంద్రంలో అనారోగ్యంతో మృతిచెందిన సమ్మె ట రాజేందర్ కుటుంబానికి నాయకుడు నేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ యువకులు రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. రాజేందర్ అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ముదిరాజ్‌లను బీసీ‘ఏ’లో చేర్చాలి

కోరుట్లటౌన్: ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చి మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో సభ్యత్వం అవకాశం కల్పించాలని తహసీల్దార్ సత్యనారాయణకు శనివారం వినతిపత్రం అందజేశారు. ముదిరాజ్ సంఘం పట్టణ, మండల అధ్యక్షుడు గెల్లె గంగాధర్, ఉరుమడ్ల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా యువత అధ్యక్షుడు ఉరుమడ్ల చరణ్, నాయకులు పాతర్ల నర్సయ్య, గెల్లె శ్రీనివాస్, బాబూరావు, గండ్ర లింగారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో లైన్‌మన్ మృతి

మెట్‌పల్లి(కోరుట్ల): మండలంలోని మారుతీనగర్ వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో శనిగరపు సురేష్(34) అనే వ్యక్తి మృతిచెందినట్లు ఎస్‌ఐ అశోక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మంథని మండలానికి చెందిన సురేష్ కొంతకాలంగా కోనరావుపేటలో జూనియర్ లైన్‌మన్‌గా పని చేస్తూ మెట్‌పల్లిలో నివాసముంటున్నాడు. గురువారం రాత్రి విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై మెట్‌పల్లికి వస్తుండగా, గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు నిజామాబాద్ తీసుకెళ్తుండగా, మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లున్నారు. భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన

కోరుట్లరూరల్: మండలంలోని మాదాపూర్, పైడిమడుగు, జోగన్‌పల్లి గ్రామాల్లో శనివారం పలు అభివృద్ధి పనులను ఎంపీడీవో పరిశీలించారు. పైడిమడుగు గ్రామంలో శ్మశాన వాటిక నిర్మాణానికి స్థల పరిశీలన జరిపారు. మాదాపూర్, జోగన్‌పల్లి గ్రామాల్లో డంపింగ్ యార్డు నిర్మాణాలకు అనుకూలమైన స్థలాన్ని సర్పంచ్‌లతో కలిసి పరిశీలించారు. సర్పంచ్ దారిశెట్టి రాజేశ్, చంద్ర, లహరి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేత్రదానం



సమ్మెట రాజేందర్(ఫైల్)

ఇబ్రహీంపట్నం : మండలకేంద్రానికి చెందిన సమ్మెట రాజేందర్(26) గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబసభ్యులు కోరికమేరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి వైద్యుడు డాక్టర్ నరేశ్ నేత్రాలను సేకరించి ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి హైదరాబాద్‌కు తరలించారు. క్లబ్ అధ్యక్షుడు జాజల జగన్‌రావు , ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగౌడ్, కోశాధికారి అమేటి కృష్ణ, టీఆర్‌ఎస్ నాయకులు నేమూరి సత్యనారాయణ ఉన్నారు.

ఐకేపీ వీవోఏల సమావేశం

కోరుట్లరూరల్: మండలంలోని అన్ని గ్రామాల ఉపాధి కూలీల ఆధార్, బ్యాంక్ ఖాతాల అనుసంధానం చేయడానికి ఐకేపీ వీవోఏలతో శనివారం మండల పరిషత్‌లో ఎంపీడీవో సంతోష్‌కుమార్ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని ఉపాధికూలీల ఆధార్ కార్డులను సేకరించేందుకు, హరితహారంలో మొక్కలు నాటేందుకు ప్రణాళిక తయారు చేయడం, మరుగుదొడ్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సమావేశంలో ఎంపీడీవో సూచించారు. ఐకేపీ ఏపీవో శంకర్ పాల్గొన్నారు.

యోగాసనాల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న మేయర్

కోరుట్లటౌన్: పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు యోగాసనాలు వేసి జిల్లా స్థాయిలో ప్రతిభ చాటారు. ఉమ్మడి జిల్లాకేంద్రంలోని డా.బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహించారు. పతంజలి జిల్లా యోగా ప్రచారక్ కస్తూరి రాజన్న ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. వీరికి కరీంనగర్ మేయర్ రవీందర్‌సింగ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. గుజ్జేటి వెంకటేశ్, రంజిత్, కస్తూరి శ్రీలేఖ, శృతి, అనూశ్రీ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



లక్ష్మీనారాయణ

అంశం : హరితహారం

అడిషనల్ పీడీ, ప్రత్యేక అధికారి, ఇబ్రహీంపట్నం,

ప్రశ్న: మండలంలోని ఎన్ని లక్ష్యాల మొక్కలు నాటే లక్ష్యం కాగా ఇప్పటివరకు ఎన్ని మొక్కలు నాటారు?

జవాబు: హరితహారంలో భాగంగా ఇప్పటివరకు 5 లక్షల 10 వేల మొక్కలు నాటాం. 2 లక్షల 90 వేల మొక్కలు ఈనెల31 వరకు నాటి పూర్తి చేస్తాం.

ప్రశ్న: హరితహారంలో లక్ష్యాన్ని ఎప్పటివరకు పూర్తి చేస్తారు?

జవాబు: హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈనెల 31 వరకు పూర్తి చేస్తామని, ఆయా నోడల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశాం.

ప్రశ్న: మొక్కలను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలు?

జవాబు: ఎక్కడైతే మొక్కలు నాటామో నీళ్లు పోయడానికి గ్రామాల్లో హెచ్‌ఆర్‌డీ సభ్యులను నియమించాం. సర్పంచ్‌లతో కలిసి మొక్కలను పరిశీలిస్తున్నాం.

ప్రశ్న: ఎన్ని హరితహార రక్షక దళాలు ఏర్పాటు చేశారు.

జవాబు: మండలంలోని 20 గ్రామాల్లో గ్రామానికి 51 రక్షక దళాలను ఏర్పాటు చేశాం. పాఠశాలల ఆవరణలో నాటిన మొక్కలకు కూడా రక్షక దళం ఏర్పాటు చేశాం.

ప్రశ్న: హరితహార రక్షక దళాలు గ్రామాల్లో పనిచేస్తున్నాయా?

జవాబు: రక్షక దళాలకు కలెక్టర్‌తో ఐడీకార్డులు ఇవ్వనున్నాం. రక్షక దళాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి మొక్కలు కాపాడేందుకు కృషి చేస్తున్నాం.మొక్కలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటాయి.

ఫీడర్ ఛానల్ ధ్వంసం



ధ్వంసమైన ఫీడర్ ఛానల్

కోరుట్లరూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలోని మాటుకాలువ ఫీడర్ ఛానల్‌ను అయిలాపూర్ గ్రామానికి చెందిన కొందరు రైతులు శనివారం ధ్వంసం చేశారు. యూసుఫ్‌నగర్ గ్రామం నుంచి అయిలాపూర్ పెద్దచెరువుకు నీరు వెళ్లేందుకు మాటుకాలువ ఉంది. మాటుకాలువకు మధ్యలో ఐదు ఫీడర్ ఛానల్‌లు నిర్మించేందుకు మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా రూ.7 లక్షలు మంజూరయ్యాయి. ఫీడర్ ఛానల్ నిర్మించడంతో అయిలాపూర్ పెద్దచెరువుకు నీరు రావడంలేదని కొందరు రైతులు ఒక ఫీడర్ ఛానల్‌ను జేసీబీతో ధ్వంసం చేశారు. ఏఈ సిరాజొద్దీన్ సమస్యను పరిష్కరిస్తామన్నారు.

మట్టి గణపతి భజే

గణేశ్ నవరాత్రులు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్లాస్టర్‌ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన గణనాథులతో కాలుష్యం ఏర్పడుతుందని విస్తృత ప్రచారం చేయడంతో ప్రజల్లో అవగాహన పెరిగింది. దీంతో చాలా మంది మట్టిగణపతిని ప్రతిష్ఠించడానికే మొగ్గు చూపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లోని భక్తులు ఇళ్లల్లో, మండపాల్లో మట్టి గణపతులను నెలకొల్పారు. ఈ సందర్భంగా మట్టి గణపతులతో దిగిన సెల్ఫీ దృశ్యాలు సాక్షికి పంపించారు.



తాము తయారు చేసిన మట్టి గణపతితో ఎంపీపీఎస్ మల్లారం 4వ తరగతి విద్యార్థులు, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా



గడప రఘుపతిరావు, కొత్తలింగంపేట, చందుర్తి మండలం, రాజన్న సిరిసిల్ల



అల్లెంకి సృజన్ కుమార్ వీణవంక, కరీంనగర్



తమ్మిశెట్టి రమేశ్‌బాబు, కట్టరాంపూర్, కరీంనగర్



వి. భవానీ, భగత్‌నగర్, కరీంనగర్



రుచిత, వర్షిత, ముస్తాబాద్, రాజన్న సిరిసిల్ల



యూపీఎస్ పోసానిపేట విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కథలాపూర్ మండలం, జగిత్యాల



ముల్క శ్రీకాంత్ అండ్ ఫ్రెండ్స్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం



గాలిపెల్లి శేఖర్, దీప్తి, చింటు నల్లంపూలపల్లి, కొడిమ్యాల మండలం, జగిత్యాల



ఫ్రెండ్స్ స్టార్ యూత్, పైడిమడుగు, కోరుట్ల మండలం, జగిత్యాల



నూతి సురేశ్, వెల్ది, మానకొండూర్ మండలం, కరీంనగర్



ఎం. రమేశ్‌శర్మ, రాయికల్, జగిత్యాల



వి. హర్షిణి పటేల్, పవర్‌హౌస్‌కాలనీ, గోదావరిఖని




యెల్మల వెంకటేశ్, పోతారం, కథలాపూర్ మండలం, జగిత్యాల



లావుడ్య నరేశ్, తుర్తి, కథలాపూర్ మండలం, జగిత్యాల జిల్లా



బి. నరేశ్, మోతుకురావుపేట మేడిపల్లి మండలం, జగిత్యాల



నలుమాచు చంద్రశేఖర్, శ్రీ షిర్డీసాయి భక్తమండలి ప్రెసిడెంట్, కరీంనగర్



బుర్ర కుమార్, సూపర్‌బజార్, హుజూరాబాద్



మార్కండేయ ఉత్సవ సమితి బోయినపల్లి, రాజన్న సిరిసిల్ల



జి. రాకేశ్, లేపాక్షి రెసిడెన్సీ, కట్టరాంపూర్, కరీంనగర్



కొండ మల్లేశం సుల్తానాబాద్, పెద్దపల్లి



జి. మౌనిక పాతబజార్, కరీంనగర్



జెడ్పీహెచ్ఎస్ నమిలికొండ ఉపాధ్యాయులు కొడిమ్యాల మండలం, జగిత్యాల



అమలాపురపు రూపిక, సోహల్య, పెద్దపల్లి



పి. శ్రీలేఖరెడ్డి కట్టరాంపూర్, కరీంనగర్



శ్రీరామోజు అశోక్ అశోక్‌నగర్, కరీంనగర్



అశోక్‌రెడ్డి విఠల్‌నగర్, గోదావరిఖని



పి. సిద్ధార్థ, రాంచంద్రాపూర్ కాలనీ, భగత్‌నగర్ కరీంనగర్



కందుల రాంచరణ్‌తేజ్, సంధ్యారాణి, లింగాపూర్, రామగుండం జెడ్పీటీసీ సభ్యురాలు